సాక్షి

శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు

శుక్రవారం । 20 । అక్టోబర్ । 2023



సోమశిలలో 30.540 టీఎంసీలు

సోమశిల: సోమశిల జలాశయంలో గురువారం నాటికి 30.540 టీఎంసీలు ఉన్నాయి. జలాశయానికి 619 క్యూసెక్కుల వంతున వరద వచ్చి చేరుతోంది.



బంగారం ధరలు

24 క్యారెట్లు (10గ్రాములు)	రూ.61,610
22 క్యారెట్లు ఆర్నమెంట్ (1గ్రా)	రూ.5,563
3శాతం జీఎస్టీతో	రూ.5,730
నవర (8గ్రా)	రూ.45,840

వాతావరణం

గరిష్టం/కనిష్టం 30.0 /26.4

గురువారం గాలిలో తేమ 64 శాతం ఉంది. శుక్రవారం ఎండతీవ్రత. ఉష్ణోగ్రతలు సాధారణంగా ఉండే అవకాశం ఉందని వాతావరణశాఖ అధికారులు తెలిపారు.

న్యూస్‌రీల్

సూక్ష్మసేద్యంపై అవగాహన ముఖ్యం

• ఏపీఎంఐపీ పీడీ శ్రీనివాసులు



సమావేశంలో మాట్లాడుతున్న పీడీ శ్రీనివాసులు

పొదలకూరు: సూక్ష్మసేద్యం వల్ల కలిగే లాభాలపై రైతులు అవగాహన పెంపొందించుకోవాలని ఏపీ ఎంఐపీ పీడీ బి.శ్రీనివాసులు పేర్కొన్నారు. మండలంలోని ఆల్తుర్తి గ్రామంలో బిందు, తుంపర్ల సేద్యంపై గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పీడీ మాట్లాడుతూ బిందు, తుంపర్ల సేద్యం చేస్తే ప్రతి చెట్టుకు నీరు సంవృద్ధిగా చేరుతుందన్నారు. ప్రభుత్వం రాయితీపై సూక్ష్మసేద్యం పైపులను అందజేస్తున్నట్టు తెలిపారు. చిన్న సన్నకారు రైతులు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా సూచించారు. ఈ సందర్భంగా రైతులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేసి అవగాహన కల్పించారు.

స్కానింగ్ సెంటర్లలో తనిఖీలు



స్కానింగ్ సెంటర్లను తనిఖీ చేస్తున్న అధికారులు

నెల్లూరు సిటీ: నగరంలో పీసీ అండ్ పీఎన్‌డీటీ కింద రిజిస్టర్ రెన్యువల్ చేసుకున్న స్కానింగ్ సెంటర్‌లను గురువారం డాక్టర్ ఖాదర్‌వలి, డాక్టర్ ఎం రమేష్ ఆధ్వర్యంలో రెండు బృందాలుగా ఏర్పడి తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కలెక్టర్ హరినారాయణన్, వైద్య ఆరోగ్య శాఖ అధికారి పెంచలయ్య ఆదేశాల మేరకు తనిఖీలు చేస్తున్నట్లు తెలిపారు. అరవింద కిడ్నీసెంటర్, ఆతిద్య హాస్పిటల్, ఉమా న్యూరో సెంటర్, ఎస్‌వీ స్కాన్ సెంటర్, లక్ష్మీ స్కాన్ సెంటర్, సాయి చందన్ హాస్పిటల్, వసుమతి హాస్పిటల్, వెంకటేశ్వర సిటీస్కాన్, వెంకటరమణ హాస్పిటల్, సరస్వతి స్కాన్, సాయి పథం స్కాన్ సెంటర్లను తనిఖీ చేశారు. రిజిస్టర్‌లు, నివేదికలను క్షుణ్ణంగా పరిశీలించారు. తనిఖీల్లో డీఈఎంఓ బి.శ్రీనివాసరావు, కనకరత్నం, ఐ శ్రీనివాసరావు, కుసుమకుమారి పాల్గొన్నారు.

అదృశ్యమైన బాలికలు తల్లిదండ్రుల చెంతకు

సంగం: సంగం మండలంలోని మక్తాపురంలో బుధవారం అదృశ్యమైన బాలికలను సంగం ఎస్సై నాగార్జునరెడ్డి తల్లిదండ్రుల చెంతకు చేర్చారు. మక్తాపురం గ్రామానికి చెందిన 10వ తరగతి చదువుతున్న ఇద్దరు బాలికలు మంగళవారం రాత్రి భోజనాల అనంతరం వారి వారి ఇళ్లలో నిద్రించి బుధవారం అదృశ్యం కాగా తల్లిదండ్రులు సంగం పోలీసులకు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. దీంతో వేట కొనసాగించిన ఎస్సై నాగార్జునరెడ్డి బాలికలు ఆచూకీ కావలి సమీపంలోని రామాయపట్నం వద్ద ఉన్నట్లు గుర్తించారు. దీంతో బాలికలను సంగం పోలీస్‌స్టేషన్‌కు తీసుకొచ్చి గురువారం వారి తల్లిదండ్రులకు అప్పగించారు.

ఆత్మకూరు ఆర్డీఓ బదిలీ

నెల్లూరు(దర్గామిట్ట): రాష్ట్రవ్యాప్త బదిలీల్లో భాగంగా ఆత్మకూరు రెవెన్యూ డివిజనల్ అధికారిణిగా విధులు నిర్వహిస్తున్న ఎస్ కరుణ కుమారి బదిలీ అయ్యారు. ఆమె స్థానంలో పోస్టింగ్ కోసం ఎదురుచూస్తున్న కురబా మధులత ఆత్మకూరు ఆర్డీఓగా నియమితులయ్యారు. కరుణకుమారి ఎస్‌ఈబీ జనరల్ అడ్మినిస్ట్రేషన్‌కు బదిలీ అయ్యారు.

స్టాఫ్‌నర్స్ పోస్టులకు దరఖాస్తుల స్వీకరణ

నెల్లూరు సిటీ: జిల్లా వైద్య ఆరోగ్య శాఖలో ఎన్‌హెచ్‌ఎం – ఎస్‌ఎన్‌సీయూ నందు కొత్తగా స్టాఫ్ నర్స్ అండ్ సపోర్టింగ్ స్టాఫ్ పోస్టులలో కాంట్రాక్ట్ ప్రాతిపదికన నియామకాలకు ఈనెల 20వ తేదీ నుంచి 22వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఎం పెంచలయ్య గురువారం ప్రకటనలో తెలిపారు. విజయవాడ కమిషనర్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ ఆదేశాలు మేరకు కలెక్టర్ హరినారాయణన్ సూచనల మేరకు నియామకాలు మెరిట్, రిజర్వేషన్ విధానాన్ని అనుసరించి చేస్తున్నట్లు తెలిపారు. దరఖాస్తుల కోసం "rprneore.ap.gov.in/notice/recruitment" వెబ్ సైట్‌ను సందర్శించాలని సూచించారు. అభ్యర్థులు తమ దరఖాస్తులకు అన్ని సర్టిఫికెట్లను జతపరిచి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో సమర్పించాలన్నారు.

పంట పొలాల్లో జలకళ



రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక రైతుల కోసం ప్రవేశపెట్టిన వైఎస్సార్ జలకళ పథకం రైతులకు ఎంతగానో ఉపయోగపడుతోంది. ఈ పథకం ద్వారా సన్న, చిన్నకారు రైతులకు మేలు జరిగేలా ప్రభుత్వం ఉచితంగా బోర్లు ఏర్పాటు చేస్తోంది. దీంతోపాటు ఉచితంగా విద్యుత్ సరఫరా చేస్తుండడంతో చిన్న రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

- వైఎస్సార్ జలకళ పథకంతో చిన్న రైతులకు మేలు
- ఉచితంగా బోర్లు ఏర్పాటు చేస్తున్న జగనన్న ప్రభుత్వం
- ఇప్పటి వరకు జిల్లాలో 2,107 బోర్ల ఏర్పాటు
- ఇందుకోసం రూ.19.31 కోట్లు వ్యయం
- లక్ష్య సాధన దిశగా అధికారుల చర్యలు



వైఎస్సార్ జలకళ పథకం కింద చిన్నబ్బీపురంలో ఏర్పాటు చేస్తున్న బోరు

సంగం: వైఎస్సార్ జలకళ పథకంలో భాగంగా బోర్ల లోతు, భూమి రకం, ఎంత మేర పంట సాగవుతోందన్న అంశాల ఆధారంగా పంపు సెట్లు, మోటార్లు బిగిస్తున్నారు. ఈ పథకం ద్వారా అర్హులైన రైతుల పొలాల్లో ముందుగానే భూగర్భ జలాల స్థాయిని శాస్త్రీయంగా సర్వే చేస్తారు. నీరు అందుబాటులో ఉంటుందని నిర్ధారణ అయిన తరువాత బోరు ఏర్పాటు చేస్తున్నారు. ఉచిత బోర్లతో పాటు పంపు సెట్లు, మోటార్లను కూడా ఉచితంగానే ప్రభుత్వం అమర్చుతోంది. అంతేకాదు వాటికి ఉచితంగానే విద్యుత్ కనెక్షన్లు కూడా ఇస్తోంది. అలాగే ఒక రైతుకు ఒకే చోట 2.5 నుంచి 5 ఎకరాల లోపు పొలం ఉన్నట్లయితే ఈ పథకానికి అర్హుడిగా పరిగణిస్తారు. ఒక రైతుకు అంత పొలం లేకపోతే కొందరు రైతులు గ్రూపుగా ఏర్పడి ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవచ్చు. ఈ పథకం కింద ఉచితంగా బోరుబావుల కోసం ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకుంటే సచివాలయంలోని వీఆర్‌ఓలు పరిశీలించి డ్వామా పీడీకి, ఎంపీడీఓకు సమాచారమిస్తారు. దరఖాస్తు చేసుకున్న రైతులకు ఏ రోజు బోరు ఏర్పాటు చేసేది సమాచారం అందజేస్తారు. బోరు ఏర్పాటుకు గరిష్టంగా రాష్ట్ర ప్రభుత్వం రూ.2.5 లక్షలు కేటాయిస్తుంది. ప్రతి ఏడాది లక్ష్యం మేరకు బోర్ల రిగ్గులు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం జలకళ పథకం ద్వారా ఏర్పాటు చేయడంతో రైతులకు నీటి కష్టాలు తప్పుతున్నాయి.

తొలగుతున్న సాగునీటి ఇబ్బందులు

వైఎస్సార్ జలకళ పథకం ద్వారా ఇప్పటి వరకు జిల్లాలో 2,107 బోర్లు ఏర్పాటు చేశారు. ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.19.31 కోట్లను ఖర్చు చేసి రైతులకు లబ్ధి చేకూర్చింది. ప్రభుత్వం రైతుల కోసం ప్రారంభించిన వైఎస్సార్ జలకళ పథకం ద్వారా సాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్న రైతులు ఉచితంగా బోర్లు ఏర్పాటు చేసుకుని వ్యవసాయ పనుల్లో నిమగ్నమవుతున్నారు. ఏడాదికి 300 బోర్లు ఏర్పాటు చేయాలనే లక్ష్యంతో అధికారులు ముందుకు వెళుతున్నారు.

నియోజకవర్గాల వారీగా వివరాలు

ఇప్పటి వరకు ఆత్మకూరు నియోజకవర్గంలో 637 బోర్లు, కందుకూరు 346, కోవూరు 281, నెల్లూరు 647, ఉదయగిరి 196 బోర్లు ఏర్పాటు చేశారు. ఇందు కోసం రూ.19.31 కోట్లు ఖర్చు చేసినట్లు అధికారులు తెలిపారు. దీనికి తోడు సబ్ మెర్సిబుల్ పంపు సెట్లను 13 ప్రాంతాల్లో ఏర్పాటు చేసి మరింత మంది రైతులకు సాగునీటి కష్టాలు లేకుండా చేస్తుండడంతో జిల్లాలోని అన్నదాతలు రైతు పక్షపాత ప్రభుత్వానికి నీరాజనాలు పలుకుతున్నారు.

మాకు సాగునీటి వసతి కల్పించారు



మా గ్రామంలో మాకు తరతరాలుగా సాగు చేసుకునేందుకు పొలం ఉంది. కానీ సాగునీరు అందుబాటులో లేదు. దీంతో చాలా ఏళ్లుగా పంటలు సాగు చేసుకోలేక ఇబ్బందులు పడేవాళ్లం. కాని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి వైఎస్సార్ జలకళ పథకం ద్వారా మా పొలంలో బోరు ఏర్పాటు చేయడంతో సాగునీటి కష్టం తొలగిపోయింది. ఈ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రికి జీవితాంతం రుణపడి ఉంటాం.

– వంశీ, రైతు, చిన్నబ్బీపురం

రైతులు సద్వినియోగం చేసుకోవాలి



వైఎస్సార్ జలకళ పథకం ద్వారా సాగునీటి కోసం రైతులకు ఉచితంగా బోర్లు వేస్తున్నాం. బోర్లు అవసరమైన రైతులు గ్రామ సచివాలయాల్లో దరఖాస్తులు అందజేయాలి. దరఖాస్తుతో పాటు హక్కుదారు పత్రాల జిరాక్సులు అందచేస్తే క్షేత్రస్థాయి పరిశీలన అనంతరం రైతుల పొలాల్లో బోరు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటాం. మోటార్‌ను అమర్చి నీటిని భూమిపైకి తెచ్చేంత వరకు అధికారులే అన్ని చర్యలు తీసుకుంటారు. ఈ పథకాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి.


– వెంకట్రావు, ప్రాజెక్ట్ డైరెక్టర్, డ్వామా

■ నేటి అలంకారం



■ సరస్వతీదేవిగా అమ్మవారు

కావలికి చెందిన సుప్రసిద్ధ రచయిత మహమ్మద్ ఖదీర్ బాబుకు వైఎస్సార్ అచీవ్‌మెంట్ అవార్డును 2023 సంవత్సరానికి ప్రకటించారు. – వివరాలు IIలో



తూకాల్లో మోసాలపై కేసులు

నెల్లూరు (వీఆర్సీసెంటర్): తక్కెడ, తూకాల్లో మోసాలను గుర్తించి పలు దుకాణాలపై కేసులు నమోదు చేసినట్లు లీగల్ మెటరాలజీ నెల్లూరు శాఖ ఉపనియంత్రణ అధికారి కె ఐసాక్ ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం సాక్షిలో 'టక్కరి తక్కెడ' శీర్షికతో వచ్చిన కథనంపై ఆయన స్పందించారు. గత నెలలో కూరగాయల మార్కెట్‌లో 13, చికెన్, మటన్ దుకాణాల్లో 16, నూనె కంపెనీలు, బంగారు షాపుల్లో 18 కేసులు నమోదు చేసినట్లు తెలిపారు.

పేదల పక్షపాతి జగనన్న



లబ్ధిదారులకు జగనన్న చేదోడు చెక్కును అందజేస్తున్న కలెక్టర్ హరినారాయణన్, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ అరుణమ్మ, విజయా డెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, నగర మేయర్ పొట్లూరి స్రవంతి

- జిల్లాలో 18,090 లబ్ధిదారులకు మేలు
- వారి ఖాతాలకు రూ.18.09 కోట్ల జమ
- లబ్ధిదారులకు మెగా చెక్కు అందజేత

నెల్లూరు(దర్గామిట్ట): పేద, బడుగు బలహీన వర్గాల అభివృద్ధి, సంక్షేమం కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో కృషి చేస్తూ పేదల పక్షపాతిగా నిలిచారని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ అన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు నుంచి గురువారం జగనన్న చేదోడు పథకం కింద లబ్ధిదారుల ఖాతాలలో బటన్ నొక్కి నగదు జమ చేయగా నెల్లూరు కలెక్టరేట్ తిక్కన ప్రాంగణం నుంచి కలెక్టర్ ఎం హరినారాయణన్, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ, మేయర్ స్రవంతి తదితరులు వర్చువల్‌గా పాల్గొన్నారు. లబ్ధిదారులైన రజకులు, నాయీబ్రాహ్మణులు, టైలర్లకు మెగా చెక్కును అందచేశారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ మాట్లాడుతూ పాదయాత్రలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ కుల, మత వర్గాలకు పార్టీలకు అతీతంగా ముఖ్యమంత్రి పథకాలు అందజేస్తున్నారని అన్నారు. సమాజానికి వెన్నెముక అయిన బీసీలు మిగిలిన వారితో సమానంగా ఎదగాలని ముఖ్యమంత్రి జగనన్న చేదోడు పథకం ద్వారా ఆర్థిక సహాయం అందజేస్తున్నారని, ఏడాదికి రూ.10వేలు చొప్పున గత నాలుగు సంవత్సరాల్లో లక్షలాది మంది రజకులు, నాయీ బ్రాహ్మణులు, టైలర్లకు రూ.1252 కోట్లు లబ్ధి చేకూర్చారని ఆమె పేర్కొన్నారు. కలెక్టర్ ఎం హరినారాయణన్ మాట్లాడుతూ జిల్లాలో 18,090 మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి రూ.10వేలు చొప్పున రూ.18.09 కోట్లు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వారి ఖాతాల్లో జమ చేశారన్నారు. వృత్తి చేసుకునే పేద వర్గాల వారు వడ్డీల బారిన పడకుండా ప్రభుత్వం ఇస్తున్న సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో విజయా డెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, జంగం కార్పొరేషన్ చైర్‌పర్సన్ ప్రసన్న, సంచార జాతుల చైర్‌పర్సన్ ఆసీఫా, బీసీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ నిర్మలాదేవి, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

నాలుగు విడతల్లో అందజేసింది

విడత	లబ్ధిదారులు	నగదు (రూ.కోట్లలో)
మొదటి విడత	16,563	16.57
రెండో విడత	16,014	16.01
మూడో విడత	18,522	18.52
నాలుగో విడత	18,090	18.09
మొత్తం	69,189	69.18

సర్వేపల్లి ప్రజలకు జీవితాంతం రుణపడి ఉంటా



మొగళ్లూరుకు వేసిన సిమెంటు రోడ్డును ప్రారంభించిన మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

- అభివృద్ధి మంత్రం తప్ప నీచరాజకీయాలు చేయను
- సోమిరెడ్డిపై పోటీ చేయడం దౌర్భాగ్యం
- వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

పొదలకూరు: సర్వేపల్లి నియోజకవర్గ ప్రజలకు జీవితాంతం రుణపడి ఉంటానని, తనను రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలిపించి మంత్రిని చేసిన ఘనత వారికే దక్కుతుందని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి డాక్టర్ కాకాణి గోవర్ధన్‌రెడ్డి అన్నారు. తనకు అభివృద్ధి మంత్రం తప్ప నీచరాజకీయాలు చేతకాదన్నారు. పొదలకూరు మండలం మొగళ్లూరు బ్రాంచిరోడ్డు (సీసీ రోడ్డు) పనులు రూ.1.13 కోట్లతో పూర్తి కావడంతో మంత్రి గురువారం ప్రారంభించారు. వావింటపర్తి గ్రామంలో సచివాలయం, రైతు భరోసా కేంద్రం, విలేజ్ హెల్త్ క్లినిక్ భవనాలు, సైడ్ డ్రెయిన్ల పనులు రూ.2.11 కోట్లతో పూర్తి కావడంతో వాటిని మంత్రి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ సర్వేపల్లి నియోజకవర్గ చరిత్రలో గతంలో ఇంతగా అభివృద్ధి జరిగింది లేదన్నారు. నియోజకవర్గంలో ఎక్కడ మట్టిరోడ్డు ఉన్నా తన దృష్టికి తీసుకువస్తే వెంటనే సిమెంటు రోడ్డు నిర్మాణం చేపట్టడం జరుగుతుందని హామీ ఇచ్చారు. తన వద్ద ఉన్న నోట్ బుక్‌లో ప్రజలు చెప్పే సమస్యలను నోట్ చేసుకుని ప్రతినిత్యం ఉదయం సంబంధిత అధికారులకు ఫోన్‌చేసి మాట్లాడి వీలైనంత త్వరగా సమస్యలను పరిష్కరించడం జరుగుతుందన్నారు.

సోమిరెడ్డివి నీచరాజకీయాలు

ప్రత్యర్థి ఎంత గట్టివాడైతే అంత విలువ మనకు పెరుగుతుందని అయితే సోమిరెడ్డి లాంటి నీచరాజకీయాలు చేసే వ్యక్తిపై తాను పోటీ చేయడం దౌర్భాగ్యంగా భావిస్తున్నట్లు మంత్రి కాకాణి అన్నారు. ఏ మాత్రం రాజకీయ విలువలు లేని నాయకుడు సోమిరెడ్డని దుయ్యబట్టారు. ఓటమిని అలవాటుగా మార్చుకున్న సోమిరెడ్డి గ్రామాల్లో గొడవలు సృష్టిస్తూ సర్వేపల్లి ప్రజలపై కక్ష పెంచుకున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో తహసీల్దార్ కే.వీరవసంతరావు, ఎంపీడీఓ నగేష్‌కుమారి, వైస్ ఎంపీపీ వేణుంబాక చంద్రశేఖర్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ బచ్చల సురేష్‌కుమార్‌రెడ్డి, కాంట్రాక్టర్ వి.ప్రభాకర్‌రెడ్డి, మొగళ్లూరు, వావింటపర్తి, పులికల్లు, ఆర్‌వైపాళెం సర్పంచులు ఆకుల లక్ష్మి, నెట్టెం కష్ణంనాయుడు, జి.వెంకటసుబ్బమ్మ, డి.పెంచలమ్మ, ఏఎంసీ చైర్మన్ పెంచలరెడ్డి, నాయకులు యాతం పెంచలరెడ్డి, ఆకుల గంగిరెడ్డి, కె.కోటేశ్వరరావు, యనమల శ్రీనివాసులురెడ్డి, ఎం.మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.

జిల్లాకు త్రీ ఫేస్ విద్యుత్ సరఫరా



రామ్మూర్తినగర్ విద్యుత్ సబ్‌స్టేషన్‌ను పరిశీలిస్తున్న సంతోషరావు

- రూ.717.25 కోట్లతో వేగంగా జరుగుతున్న పనులు
- దీంతో విద్యుత్ సమస్యలకు చెక్
- వ్యవసాయ ఫీడర్లకు 494 ప్రత్యేక లైన్ల ఏర్పాటు
- ఏపీఎస్పీడీసీఎల్ సీఎండీ సంతోషరావు

నెల్లూరు (వీఆర్సీసెంటర్): ఉమ్మడి నెల్లూరు జిల్లాకు పునరుద్ధరించిన పంపిణీ పథకం (ఆర్‌డీఎస్‌ఎస్) ద్వారా రూ.717.25 కోట్లతో గ్రామాలకు త్రీఫేస్ విద్యుత్ సరఫరా అందించనున్నామని ఏపీఎస్పీడీసీఎల్ సీఎండీ కె సంతోషరావు తెలిపారు. నెల్లూరు టౌన్ డివిజన్ విద్యుత్ అధికారులతో గురువారం ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. విద్యుత్ భవన్‌లోని స్కాడా కార్యాలయ భవనంలో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ త్రీఫేస్ విద్యుత్ సరఫరా చేసేందుకు గ్రామాల్లో 492 వ్యవసాయ ఫీడర్లను గుర్తించామని, ఈ ఫీడర్లకు ప్రత్యేక విద్యుత్ లైన్లను ఏర్పాటు చేసి విద్యుత్ సరఫరాలో అంతరాయాలు, లో ఓల్టేజీ సమస్యలకు చెక్ పెట్టవచ్చని అన్నారు. అదేవిధంగా జిల్లాకు నూతనంగా 5 ప్రత్యేక 33 కేవీ ఓవర్ లోడ్ విద్యుత్ ఫీడర్లను ఏర్పాటు చేస్తున్నామని దీంతో గ్రామీణ ప్రాంతాల్లో సైతం చిన్న పరిశ్రమలకు త్రీఫేస్ విద్యుత్ సరఫరా అందించడానికి వీలవుతుందన్నారు. క్షేత్ర స్థాయిలో విద్యుత్ సరఫరాలో సమస్యలను తెలుసు కునేందుకు డివిజన్ స్థాయిలో సమీక్షా సమావేశాలు నిర్వహిస్తున్నామని అన్నారు. జగనన్నకు చెబుదాం, స్పందన కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇచ్చి వచ్చిన ఫిర్యాదులను త్వరతగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. జగనన్న కాలనీలు, టిడ్కో గృహ సముదాయాల్లో విద్యుత్ సర్వీసులను వెంటనే మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు.

ఆకస్మిక తనిఖీ

నగరంలోని మినీబైపాస్‌రోడ్డులో ఉన్న రామ్మూర్తినగర్ విద్యుత్ సబ్‌స్టేషన్‌ను సీఎండీ సంతోషరావు గురువారం సాయంత్రం ఆకస్మిక తనిఖీ చేశారు. సబ్‌స్టేషన్‌లోని రికార్డులు పరిశీలించి విద్యుత్ సరఫరా ఏఏ ఫీడర్ల ద్వారా ఏఏ ప్రాంతాలకు సరఫరా అవుతుందో, రోజుకు ఎంత విద్యుత్ లోడ్ అవసరం అవుతుందో తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్పీ డీసీఎల్ చీఫ్ జనరల్ మేనేజర్‌లు గురవయ్య, ధర్మజ్ఞాని, సర్కిల్ ఎస్‌ఈ విజయన్, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు, అసిస్టెంట్ ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

ఖదీర్‌బాబుకు వైఎస్సార్ అచీవ్‌మెంట్ అవార్డు

సాక్షి, నెట్‌వర్క్: కావలికి చెందిన సుప్రసిద్ధ రచయిత మహమ్మద్ ఖదీర్‌బాబుకు వైఎస్సార్ అచీవ్‌మెంట్ అవార్డును 2023 సంవత్సరానికి ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని సర్వోన్నత పురస్కారాన్ని మూడేళ్లుగా ఏపీ ప్రభుత్వం అందిస్తోంది. తెలుగు భాష – సాహిత్య విభాగంలో ప్రకటించిన ఈ అవార్డు ద్వారా రూ.ఐదు లక్షల నగదు, జ్ఞాపికను అందజేయనున్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చేతుల మీదుగా అవార్డును ఖదీర్‌బాబు నవంబర్ ఒకటిన అందుకోనున్నారు.

కావలి వాసే..

మహమ్మద్ ఖదీర్‌బాబుది కావలిలోని పాతవూరు. తండ్రి కరీమ్ ఎలక్ట్రీషియన్. జవహర్‌భారతిలో చదువుకున్నారు. కావలి నేపథ్యంలో రాసిన 'దర్గామిట్ట కథలు', 'పోలేరమ్మ బండ కథలు', 'న్యూ బాంబే టైలర్స్' విశేషాదరణ పొందాయి. 'బియాండ్ కాఫీ', 'మెట్రో కథలు', 'పుప్పుజాన్ కతలు', 'కథలు ఇలా కూడా రాస్తారు'.. వంటి ఎన్నో పుస్తకాలను రచించారు. 'ఓనమాలు' సినిమాకు మాటలు రాశారు. ఈయన కథ 'న్యూ బాంబే టైలర్స్' నాటకంగా కేరళ, సింగపూర్, ఆంధ్రా, తెలంగాణలో ప్రదర్శితమైంది. ఖదీర్‌బాబు కథలకు యూకేకు చెందిన ప్రతిష్టాత్మక చార్లెస్ వాలెస్ పురస్కారం గతంలో లభించింది. సీనియర్ జర్నలిస్ట్‌గా హైదరాబాద్‌లో ఆయన స్థిరపడ్డారు.

కనులపండువగా నగరోత్సవం



నెల్లూరు(బృందావనం): నగరంలోని రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానంలో నిర్వహిస్తున్న శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా వెయ్యి మందికిపైగా భక్తులు పవిత్ర పినాకినీ నదీ జల కలశాలతో నగరోత్సవాన్ని గురువారం రాత్రి నిర్వహించారు. రాజరాజేశ్వరి అమ్మవారి సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు సన్నపురెడ్డి పెంచలరెడ్డి ఆధ్వర్యంలో పాత మున్సిపల్ కార్యాలయం నుంచి పవిత్ర జలంతో దేవస్థానానికి చేరారు. ఈ ఏడాది సుమారు 3720 మంది మాలధారణ చేశారని ఆయన వివరించారు. ఈ నెల 22న ఇరుముడి ధారణ, 23వ తేదీ వేకువజామున నాలుగు గంటలకు అమ్మవారికి పవిత్రజలంతో మహాభిషేకాన్ని నిర్వహించనున్నామని చెప్పారు. భక్తుల సంఖ్య నానాటికీ పెరుగుతున్న తరుణంలో వారి వసతి, సౌకర్యం కోసం దేవస్థాన సమీపంలోని 174 అంకణాల స్థలంలో భవన నిర్మాణాన్ని ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డి, రాజ్యసభ సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, విజయ డెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి సహకారంతో చేపట్టనున్నామని వివరించారు.

జొన్నవాడలో చోరీ

బుచ్చిరెడ్డిపాళెం రూరల్: జొన్నవాడలోని బీసీ కాలనీలో గల ఓ ఇంట్లో గుర్తుతెలియని వ్యక్తులు చోరీకి పాల్పడిన ఘటన గురువారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. పోలీసుల వివరాల మేరకు.. బీసీ కాలనీకి చెందిన రావుల వెంకటేష్ కుటుంబసభ్యులతో కలసి జొన్నవాడ కామాక్షమ్మ ఆలయంలో నిద్ర చేసేందుకు బుధవారం రాత్రి ఎనిమిదికి వెళ్లారు. తిరిగి గురువారం తెల్లవారుజామున రెండు గంటలకు ఇంటికి చేరుకోగా, తలుపు తెరిచి ఉండటాన్ని గమనించారు. లోపలికి వెళ్లి చూడగా, బీరువాలోని బంగారు చైన్, నల్లపూసల దండ, రెండు ఉంగరాలు, రెండు చెవిపోగులు చోరీకి గురయ్యాయని నిర్ధారించుకొని పోలీసులకు ఫిర్యాదు చేశారు. వీటి విలువ రూ.1.6 లక్షలు ఉంటుందని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఎస్సై వీరప్రతాప్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

27న స్కిల్ టెస్ట్

నెల్లూరు (టౌన్): భవిత కేంద్రాల్లో సహిత విద్య రిసోర్స్ పర్సన్ల పోస్టుల కోసం దరఖాస్తు చేసుకున్న అంశానికి సంబంధించిన మెరిట్ జాబితాలో యాక్సెప్టెడ్ అని రిమార్కుల కాలంలో సూచించిన అభ్యర్థులకు స్కిల్ టెస్ట్‌ను పొదలకూరు రోడ్డులోని బాలుర ఉన్నత పాఠశాలలో ఈ నెల 27న నిర్వహించనున్నారు. ఈ మేరకు సమగ్రశిక్ష ఏపీసీ ఉషారాణి గురువారం ఒక ప్రకటనను విడుదల చేశారు.

కలువాయిలో 'జగనన్నకు చెబుదాం' నేడు

నెల్లూరు(దర్గామిట్ట): ప్రజా సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం మండల స్థాయిలో చేపట్టిన జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని కలువాయిలో శుక్రవారం నిర్వహించనున్నామని కలెక్టర్ హరినారాయణన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో ప్రజల నుంచి అర్జీలను ఉదయం పది నుంచి మధ్యాహ్నం 1.30 వరకు స్వీకరించనున్నామని చెప్పారు. మండల పరిధిలోని గ్రామాల ప్రజలు తమ సమస్యలపై అర్జీలను అందజేయాలని కోరారు.

దోపిడీ దొంగల అరెస్ట్

నెల్లూరు(క్రైమ్): చంపుతామని యువకుడ్ని బెదిరించి అతని వద్ద బంగారు చైన్, సెల్‌ఫోన్‌తో పాటు యాక్టివాను అపహరించుకెళ్లిన ఘటనలో ఇద్దరు దోపిడీ దొంగలను వేదాయపాళెం పోలీసులు అరెస్ట్ చేశారు. ఇన్‌స్పెక్టర్ నారాయణ వివరాల మేరకు.. ఇందుకూరుపేట మండలంలోని జగదేవిపేటకు చెందిన నవీన్ నగరంలోని ఓ ఫర్నిచర్ షాపులో పనిచేస్తున్నారు. ఈ నెల 8వ తేదీ రాత్రి ఆయన నగరం నుంచి తన యాక్టివాపై ఇస్కాన్ సిటీ మీదుగా జాతీయ రహదారిపైకి వెళ్తూ మూత్ర విసర్జనకు ఖాళీ స్థలంలో ఆగారు. గుర్తుతెలియని ఇద్దరు యువకులు ఆయన్ను కత్తితో బెదిరించి.. మెడలోని సుమారు ఒకటిన్నర సవర్ల బంగారు గొలుసు, వీవో ఫోన్, వాహనాన్ని అపహరించుకెళ్లారు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. ఇన్‌స్పెక్టర్ తన సిబ్బందితో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి దర్యాప్తు చేపట్టారు. ఘటన జరిగిన సమీప ప్రాంతాల్లోని సీసీ పుటేజీల ఆధారంగా నిందితులను ముత్తుకూరు మండలం పొట్టెంపాడుకు చెందిన స్రవంత్, ఇందుకూరుపేట మండలం కృష్ణాపురానికి చెందిన విక్కీగా గుర్తించి గాలింపు చర్యలు చేపట్టారు. నిందితులను గొలగమూడి క్రాస్‌రోడ్డు వద్ద అదుపులోకి తీసుకున్నారు. అనంతరం వారిని పోలీస్‌స్టేషన్‌కు తరలించి తమదైన శైలిలో విచారించారు.

మద్యానికి నగదు కోసమే..

మద్యానికి బానిసైన నిందితులు తాగేందుకు సరిపడా డబ్బు ల్లేకపోవడంతో జాతీయ రహదారి వెంబడి వెళ్లే వారిని బెదిరించి నగదు దోచుకోవాలని నిర్ణయించుకున్నారు. ఇందులో భాగంగానే నవీన్‌ను బెదిరించి బంగారు గొలుసు, ఫోన్, స్కూటీని దోచుకెళ్లామని విచారణలో నిందితులు అంగీకరించారు. దీంతో వీరిని అరెస్ట్ చేసి చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్నారు. నిందితులను అరెస్ట్ చేసి సొత్తును రాబట్టేందుకు కృషి చేసిన సిబ్బందిని ఇన్‌స్పెక్టర్ అభినందించి రివార్డుల కోసం ఉన్నతాధికారులకు సిఫార్సు చేశారు.

యువకుడి దారుణహత్య

నెల్లూరు(క్రైమ్): పాతకక్షల నేపథ్యంలో యువకుడు దారుణ హత్యకు గురైన ఘటన నగరంలోని సత్యనారాయణపురంలో గురువారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. పోలీసులు, సేకరించిన సమాచారం మేరకు.. సత్యనారాయణపురానికి చెందిన మహిధర్ (28), సుష్మ దంపతులది ప్రేమ వివాహం. వీరికి ఇద్దరు పిల్లలు. యాక్టింగ్ డ్రైవర్‌గా పనిచేస్తూ కుటుంబాన్ని ఆయన పోషిస్తున్నారు. వైకుంఠపురానికి చెందిన కారు డ్రైవర్ ప్రశాంత్ అలియాస్ మారి, పెయింటర్ రామ్‌చరణ్ అలియాస్ బుగ్గ, మహిధర్ స్నేహితులు. వినాయక నిమజ్జనం సందర్భంగా వీరి మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. అప్పటి నుంచి మహిధర్‌ను ఎలాగైనా అడ్డు తొలగించాలని స్నేహితులు అదును కోసం వేచి చూడసాగారు. ఈ నేపథ్యంలో సత్యనారాయణపురంలో ఓ యువకుడి జన్మదినాన్ని బుధవారం నిర్వహించారు. వేడుకల్లో పాల్గొన్న మహిధర్, ప్రశాంత్, రామ్‌చరణ్ తెల్లవారుజాము వరకు పూటుగా మద్యాన్ని సేవించారు. వీరి మధ్య మాటామాటా పెరిగి ఘర్షణ చోటుచేసుకుంది. ప్రశాంత్, రామ్‌చరణ్ తమ వెంట తెచ్చుకున్న కత్తితో మహిధర్‌పై విచక్షణరహితంగా దాడి చేశారు. దీంతో పొట్టలోని పేగులు బయటకొచ్చి మహిధర్ అక్కడికక్కడే మృతి చెందారు. నిందితులు అక్కడి నుంచి పరారయ్యారు. ఘటనపై సమాచారం అందుకున్న ట్రాఫిక్ డీఎస్పీ అబ్దుల్ సుభాన్, నవాబుపేట ఇన్‌స్పెక్టర్ బాబీ ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు. మృతుడి కుటుంబసభ్యులు చేరుకొని కన్నీటి పర్యంతమయ్యారు. మృతుడి తల్లి మాధవి ఫిర్యాదు మేరకు ఇన్‌స్పెక్టర్ కేసు నమోదు చేశారు. పోస్ట్‌మార్టం నిమిత్తం మృతదేహాన్ని జీజీహెచ్ మార్చురీకి తరలించారు. అనంతరం కుటుంబసభ్యులకు అప్పగించారు. నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ఇన్‌స్పెక్టర్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.


గృహ నిర్మాణాలకు ఉపాధి పనులు



మాట్లాడుతున్న వెంకట్రావ్

నెల్లూరు(పొగతోట): జగనన్న కాలనీల్లో గృహ నిర్మాణాలకు సంబంధించి 90 రోజుల ఉపాధి హామీ పనులను కల్పించాలని డ్వామా పీడీ వెంకట్రావ్ ఆదేశించారు. నగరంలోని డ్వామా కార్యాలయంలో ఏపీడీలతో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 90 రోజుల పనిదినాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. సచివాలయాలు, పాఠశాలలు, ప్రభుత్వ భవనాలపై రూఫ్ టాప్ ఆర్వేస్టిక్ స్ట్రక్చర్స్‌ను నిర్మించాలన్నారు. వర్షపునీరు వృథా కాకుండా భూగర్భ జలాలు అభివృద్ధి చెందేలా చూడాలని చెప్పారు. ఉపాధి పనుల విషయంలో నిర్లక్ష్యం వహించే సిబ్బందిపై చర్యలు చేపట్టాలని సూచించారు. లోపాల్లేకుండా ఉపాధి పనులను పూర్తి చేసి రికార్డులను పక్కాగా నిర్వహించాలని ఆదేశించారు. డ్వామా ఏపీడీ సుజాత, ఏపీడీలు శంకర్‌నారాయణ, శ్రీహరి, గాయత్రి, డీవీఓ సురేష్‌బాబు పాల్గొన్నారు.

నిమ్మధరలు (కిలో)



పెద్దవి	: రూ.55
సన్నవి	: రూ.25
పండ్లు	: రూ.5

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్ ధరలు

బ్రాయిలర్ (లైవ్)	: రూ.120
లేయర్ (లైవ్)	: రూ.110
బ్రాయిలర్ చికెన్	: రూ.210
స్కిన్‌లెస్ చికెన్	: రూ.234
లేయర్ చికెన్	: రూ.187

(...12వ పేజీ తరువాయి)

219			1.3900		మిరియం పేరయ్య (చినసుబ్బయ్య)	92	88	90	102	
220			0.0950		చిట్రగుంట వెంకట రమణయ్య (వెంకమ రాజు)	92	88	90	102	
221			1.6650		ఇతరులు	92	88	90	102	
222			0.4600		బలికిరి మహేష్‌బాబు (సుబ్బారాయుడు)	92	88	90	102	
223	'90'	0.75	0.7500	పట్టా	ఇతరులు	91	44	44	89	
224	'91-1 '	2.43	2.4300	పట్టా	శ్రీబండ్లమాంబ దేవి	40,42	90,89	43	96	బోరు బావి-1, బావి-1
225	'91-2 '	0.96	0.9600	పట్టా	శ్రీబండ్లమాంబ దేవి	40,42	90,89	43	96	
226	'92'	0.57	0.5700	పట్టా	ఇతరులు	95	89	91	95	బోరు బావి-1
227	'94 '	0.32	0.3200	పట్టా	శ్రీబండ్లమాంబ దేవి	96	95	93	96	తాటిచెట్లు
228	'95 '	1.14	0.2400	పట్టా	నక్కల వెంకటేశ్వర్లు (వెంకట సుబ్బయ్య)	97	83	92	97	టేకుచెట్లు, మామిడి చెట్లు, బావి-1
229			0.1500		నక్కల యలమందయ్య (చిన సుబ్బయ్య)	97	83	92	97	
230			0.7500		ఇతరులు	97	83	92	97	
231	'96'	5.72	2.8700	పట్టా	గొల్లపోలు వెంకటేశ్వర్లు (అంకయ్య)	రావూరు	95	40,37	97	
232			0.9500		పులి యానాదమ్మ (వెంకటసుబ్బయ్య)	రావూరు	95	40,37	97	
233			1.9000		ఇతరులు	రావూరు	95	40,37	97	
234	'97'	6.69	1.2000	పట్టా	మల్లెబోయిన పుష్పావతి (తిరుపతి స్వామి)	రావూరు	95	96	100,99	టేకుచెట్లు, మామిడి చెట్లు
235			1.2000		వేల్పుల పద్మావతి (అంకమ్మరావు)	రావూరు	95	96	100,99	
236			0.1400		పోలుగంగు ప్రమీల (పోలుగంగు శ్రీనివాసులు)	రావూరు	95	96	100,99	
237			0.4300		బలికిరి మహేష్ బాబు (సుబ్బారాయుడు)	రావూరు	95	96	100,99	
238			0.4300		బలికిరి కొండలరావు (సుబ్బరాయుడు)	రావూరు	95	96	100,99	
239			0.4400		బలికిరి సుబ్రమణ్యం (సుబ్బరాయుడు)	రావూరు	95	96	100,99	
240			1.0000		వేల్పుల వెంకటరమణ (వెంకటస్వామి)	రావూరు	95	96	100,99	
241			0.4900		ఇతరులు	రావూరు	95	96	100,99	
242			1.3600		బలికిరి నాగేంద్రబాబు (సుబ్బరాయుడు)	రావూరు	95	96	100,99	
243	'100 '	8.14	2.9500	పట్టా	గొల్లపోలు చెంచులు (శేషయ్య)	99	191	97	160	బోరు బావి-2, వేపచెట్లు,
244			0.7200		నక్కల వెంకటేశ్వర్లు (వెంకట సుబ్బయ్య)	99	191	97	160	
245			1.0000		మిరియం కోటేశ్వరరావు (బాలకోటయ్య)	99	191	97	160	వేపచెట్లు
246			0.3500		మిరియం పేరయ్య (చినసుబ్బయ్య)	99	191	97	160	
247			3.1200		ఇతరులు	99	191	97	160	-
248	'102'	3.50	1.2400	పట్టా	గొల్లపోలు పెద్ద చెంచులు (చెంచు రామయ్య)	101	103	89	159	బోరు బావి-1
249			0.4800		గొల్లపోలు యానాది (చెంచయ్య)	101	103	89	159	
250			0.5100		బలికిరి సుబ్బరాయుడు (మాలకొండయ్య)	101	103	89	159	
251			0.7700		ఇతరులు	101	103	89	159	
252			0.5000		అట్ల నాగరాజు (రామ్మూర్తి)	101	103	89	159	
253	'103 '	4.53	0.5200	పట్టా	గొల్లపోలు యానాది (చెంచయ్య)	102	104	88	156 తాటిచెట్లు	బోరు బావి-1, మామిడి చెట్లు-1,
254			0.3800		బలికిరి సుబ్బరాయుడు (మాలకొండయ్య)	102	104	88	156	
255			1.1000		మిరియం కోటేశ్వరరావు (బాలకోటయ్య)	102	104	88	156	
256			0.3100		మిరియం పేరయ్య (చినసుబ్బయ్య)	102	104	88	156	
257			0.2500		నూతలపాటి శ్రీకృష్ణ (వెంకటసుబ్బయ్య)	102	104	88	156	
258			0.2500		నూతలపాటి వెంకటసాయి శివప్రసాద్ (వెంకటసుబ్బయ్య)	102	104	88	156	
259			0.2600		నూతలపాటి రవి కుమార్ (వెంకటసుబ్బయ్య)	102	104	88	156	
260			1.4600		ఇతరులు	102	104	88	156	
261	'104-1'	4.00	0.5000	పట్టా	మిరియం కోటేశ్వరరావు (బాలకోటయ్య)	103	105	84	154	
262			0.6200		మిరియం పేరయ్య (చినసుబ్బయ్య)	103	105	84	154	
263			0.4400		నూతలపాటి శ్రీకృష్ణ (వెంకటసుబ్బయ్య)	103	105	84	154	
264			0.4400		నూతలపాటి వెంకటసాయి శివప్రసాద్ (వెంకటసుబ్బయ్య)	103	105		84	154
265			0.4500		నూతలపాటి రవి కుమార్ (వెంకటసుబ్బయ్య)	103	105	84	154	
266			0.1350		నల్లావుల చెంచమ్మ (సుబ్బరాయుడు)	103	105	84	154	
267			1.1050		ఇతరులు	103	105	84	154	
268			0.3100		మిరియం వెంకటేశ్వర్లు (వెంకటస్వామి)	103	105	84	154	
269	'104-2'	3.24	0.4800	పట్టా	మిరియం కోటేశ్వరరావు (బాలకోటయ్య)	103	105	84	154	బోరు బావి-1
270			0.3000		మిరియం పేరయ్య (చినసుబ్బయ్య)	103	105	84	154	
271			0.3600		నూతలపాటి శ్రీకృష్ణ (వెంకటసుబ్బయ్య)	103	105	84	154	
272			0.3600		నూతలపాటి వెంకటసాయి శివప్రసాద్ (వెంకటసుబ్బయ్య)	103	105	84	154	
273			0.3600		నూతలపాటి రవి కుమార్ (వెంకటసుబ్బయ్య)	103	105	84	154	
274			0.5700		నల్లావుల చెంచమ్మ (వెంకటసుబ్బయ్య)	103	105	84	154	
275			0.3700		ఇతరులు	103	105	84	154	
276			0.4400		మిరియం వెంకటేశ్వర్లు (వెంకటస్వామి)	103	105	84	154	
277	105'	1.48	0.5000	పట్టా	మిరియం కోటేశ్వరరావు (బాలకోటయ్య)	104	157	84	154	
278			0.3000		మిరియం పేరయ్య (చినసుబ్బయ్య)	104	157	84	154	
279			0.1600		నూతలపాటి శ్రీకృష్ణ (వెంకటసుబ్బయ్య)	104	157	84	154	
280			0.1600		నూతలపాటి వెంకటసాయి శివప్రసాద్ (వెంకటసుబ్బయ్య)	104	157	84	154	
281			0.1700		నూతలపాటి రవి కుమార్ (వెంకటసుబ్బయ్య)	104	157	84	154	
282			0.1900		మిరియం వెంకటేశ్వర్లు (వెంకటస్వామి)	104	157	84	154	
283	'107'	4.30	0.3200	పట్టా	ఏపూరి శ్రీను (పోలయ్య)	105	108	83	154	-
284			0.7000		నూతలపాటి రమణమ్మ (రవి)	105	108	83	154	
285			0.2700		గోళ్ళ మల్లిఖార్జునరావు (పుల్లయ్య)	105	108	83	154	
286			1.1400		జడ బాలాజీ (నాగేశ్వరరావు)	105	108	83	154	
287			1.1400		జడ బాలకోటయ్య (నాగేశ్వరరావు)	105	108	83	154	
288			0.7300		గోళ్ళ మల్లిఖార్జునరావు (పుల్లయ్య)	105	108	83	154	
289	'108'	2.03	1.1750	పట్టా	పాపనబోయిన శ్రీనివాసులు (రామయ్య)	107	108	109	154	
290			0.8550		మద్ది సుకన్య (వేణు గోపాల్)	107	108	109	154	
291	'109'	3.30	0.6500	పట్టా	నక్కల వెంకటేశ్వర్లు (అదేయ్య)	107	81	82	143	
292			0.5000		నక్కల వినోద్ కుమార్ (భాస్కరరావు)	107	81	82	143	
293			0.5000		నక్కల హరికృష్ణ (భాస్కరరావు)	107	81	82	143	
294			0.8500		మద్ది సుకన్య (వేణు గోపాల్)	107	81	82	143	
295			0.5000		ఇతరులు	107	81	82	143	
296			0.3000		నక్కల పద్మ (శ్రీనివాసులు)	107	81	82	143	
297	'110'	0.20	0.2000	పట్టా	పిన్నిబోయిన మహేంద్ర (మాలాద్రి)	141	125	119	138	
298	'112'	6.52	0.8500	పట్టా	నక్కల లక్ష్మి (వెంకటేశ్వర్లు)	111	113	111	114 బోరు	బావి-1, బావి-1
299			1.7625		నక్కల సింహాద్రి (సుధాకర్)	111	113	111	114	
300			1.7625		నక్కల కిషోర్ (సుధాకర్)					
301			1.3250		నక్కల శోభన్ బాబు (అదెయ్య)	111	113	111	114	
302			0.8200		ఇతరులు	111	113	111	114	
303	'113 '	4.68	1.5600	పట్టా	నూతలపాటి శ్రీకృష్ణ (వెంకటసుబ్బయ్య)	112	245	111	114	-
304			1.5600		నూతలపాటి వెంకటసాయి శివప్రసాద్ (వెంకటసుబ్బయ్య)	112	245	111	114	
305			1.5600		నూతలపాటి రవి కుమార్ (వెంకటసుబ్బయ్య)	112	245	111	114	
306	'114'	4.82	0.7600	పట్టా	మిరియం శ్రీనివాసులు (పెదకలగయ్య)	115	245	112, 113	120, 119	బోరు బావి-2, బావి-2
307			1.4000		అనాల శైలజ (మధుబాబు)	115	245	112, 113	120, 119	
308			0.8000	పట్టా	తోడేటి పెద్దకొండయ్య (రామస్వామి)	115	245	112, 113	120, 119	
309			1.8600	పట్టా	అనాల శైలజ (మధుబాబు)	115	245	112, 113	120, 119	
310	'117 '	2.22	1.2200	పట్టా	చీకుర్తి పద్మావతి (బాలయ్య)	116	118	115	110	
311			1.0000		మారెబోయిన వెంకటేశ్వర్లు (బలరామయ్య)	116	118	115	110	
312	'118-1 '	1.22	0.4100	పట్టా	రాయని పాపారావు (కేతయ్య)	117	119	115	110	
313			0.8100		ఇతరులు	117	119	115	110	
314	'118-2 '	0.86	0.8600	పట్టా	మారుబోయిన శ్రీనివాసులు (అదేయ్య)	117	119	115	110	
315	'119 '	2.65	2.6500	పట్టా	మోదేపల్లి కోటేశ్వరరావు (చిన కొండయ్య)	118	120	114	110	
316	'120 '	2.48	2.4800	పట్టా	మోదేపల్లి హరిబాబు (చిన కొండయ్య)	119	122	114	110	
317	'122'	2.51	0.5500	పట్టా	దేవండ్ల పిచ్చమ్మ (వెంకట్రామయ్య)	120	245	245	125	
318			0.3300		రాయని సుబ్బారావు (తిమ్మయ్య)	120	245	245	125	
319			0.1900		రాయని రమణయ్య (పుల్లయ్య)	120	245	245	125	
320			0.0900		రాయని పిచ్చయ్య (చిన్నయ్య)	120	245	245	125	
321			0.0900		రాయని రమణయ్య (చిన్నయ్య)	120	245	245	125	
322			0.2500		రాయని వెంకటేశ్వరరావు (చెంచయ్య)	120	245	245	125	
323			0.1100		రాయని చెంచయ్య (పాపయ్య)	120	245	245	125	
324			0.2250		దేవళ్ళ నాగలక్ష్మి (నాగరాజు)	120	245	245	125	
325			0.3650		ఇతరులు	120	245	245	125	
326			0.3100		రాయని సుబ్బారావు (చెంచయ్య)	120	245	245	125	
327	'124 '	1.02	0.0500	పట్టా	నక్కల మురళి (రామయ్య)	126	123	125	126	
328			0.3500		పొంతం ప్రభాకర్ రావు (తిరుపాలు)	126	123	125	126	
329			0.6200		ఇతరులు	126	123	125	126	
330	'126'	6.59	1.1000	పట్టా	రాయని రత్నమ్మ (పిచ్చయ్య)	138	127	124	132	బోరు బావి-1
331			4.0000		గోను సుబ్బమ్మ (మాలకొండయ్య)	138	127	124	132	
332			0.5650		మల్లాల తిరుపతయ్య (రామయ్య)	138	127	124	132	
333			0.8100		ఇతరులు	138	127	124	132	
334			0.1150		రాయని సుబ్బారావు (చెంచయ్య)	138	127	124	132	
335	'128'	1.26	0.5800	పట్టా	మాచేపల్లి రామచంద్రయ్య (వెంకయ్య)	132	208	127	130	
336			0.6800		ఇతరులు	132	208	127	130	
337	'130'	2.84	1.4200	పట్టా	మానం వెంకట్రావు (వెంకయ్య)	131	కాలువ	128	211	బోరు బావి-1
338			1.4200		మానం సునీత (పిచ్చయ్య)	131	కాలువ	128	211	
339	'131-1'	1.27	0.0500	పట్టా	నక్కల శారద (హరిబాబు)	133	130	128	211	
340			1.2200		వడ్లమూడి అవంతి (వినోద్ కుమార్)	133	130	128	211	
341	'131-2'	1.31	1.3100	పట్టా	గుండుబోయిన పద్మావతి (భాస్కర్)	133	130	128	211	
342	'132'	3.27	0.8100	పట్టా	రాయని పాపారావు (చినపిచ్చయ్య)	134	128	126	131	
343			0.8200		సన్నెబోయిన కాశీ దేవి వురఫ్ కావ్య (కిరణ్ కుమార్)	134	128	126	131	
344			0.8200		రాయని చిన్నకోటమ్మ (చిన్నసుబ్బయ్య)	134	128	126	131	
345			0.4000		దేవళ్ళ లక్ష్మమ్మ (రమణయ్య)	134	128	126	131	
346			0.4000		దేవళ్ళ తిరుపతయ్య (వెంకట రామయ్య)	134	128	126	131	
347			0.0200		ఇతరులు	134	128	126	131	
348	'133-1 '	0.82	0.8200	పట్టా	సన్నెబోయిన కాశీ దేవి వురఫ్ కావ్య (కిరణ్ కుమార్)	180	131	132	211	
349	'133-2'	1.30	0.4200	పట్టా	ఐరుపూరి అంకెపనాయుడు (వెంకటేశ్వర్లు)	180	131	132	211	
350			0.4550		కొల్లూరి శ్రీనువాసులు (వెంకయ్య)	180	131	132	211	
351			0.4250		ఐరుపూరి ప్రసాద్ (వెంకటేశ్వర్లు)	180	131	132	211	
352	'134-1 '	1.32	1.3200	పట్టా	కొల్లూరి శ్రీనువాసులు (వెంకయ్య)	137	132	126	133, 131	
353	'134-2 '	1.82	1.8200	పట్టా	కొల్లూరి శ్రీనువాసులు (వెంకయ్య)	137	132	126	133, 131	
354	136	4.27	0.9750	పట్టా	ఐరుపూరి అంకెపనాయుడు (వెంకటేశ్వర్లు)	146	134	137	180, 178	
355			0.4525	పట్టా	దారం క్రిష్ణ (శ్రీరాములు)	146	134	137	180, 178	
356			0.4525	పట్టా	దారం శ్రీనివాసులు (శ్రీరాములు)	146	134	137	180, 178	
357			1.1500	పట్టా	మానం పిచ్చయ్య (వెంకయ్య)	146	134	137	180, 178	
358			1.2400	పట్టా	ఇతరులు	146	134	137	180,178	
359	'137 '	3.69	3.6900	పట్టా	నూతలపాటి కోటపనాయుడు (కొండయ్య)	146	134	138	136	జామాయిల్
360	'138 '	4.90	1.1900	పట్టా	నూతలపాటి రవి కుమార్ (వెంకటసుబ్బయ్య)	139	126	110	137	జామాయిల్
361			1.3200		నూతలపాటి కోటపనాయుడు (కొండయ్య)	139	126	110	137	
362			1.2000		నూతలపాటి శ్రీకృష్ణ (వెంకటసుబ్బయ్య)	139	126	110	137	
363			1.1900		నూతలపాటి వెంకట సాయి శివప్రసాద్ (వెంకటసుబ్బయ్య)	139	126	110	137	
364	'139-అ'	0.73	0.2500	పట్టా	నూతలపాటి శ్రీకృష్ణ (వెంకటసుబ్బయ్య)	141	138	140	137, 177	జామాయిల్
365			0.2400		నూతలపాటి వెంకటసాయి శివప్రసాద్ (వెంకటసుబ్బయ్య)	141	138	140	137, 177	
366			0.2400		నూతలపాటి రవి కుమార్ (వెంకటసుబ్బయ్య)	141	138	140	137, 177	
367	'139-అ'	0.70	0.2400	పట్టా	నూతలపాటి శ్రీకృష్ణ (వెంకటసుబ్బయ్య)	141	138	140	137, 177	జామాయిల్
368			0.2300		నూతలపాటి వెంకటసాయి శివప్రసాద్ (వెంకటసుబ్బయ్య)	141	138	140	137, 177	
369			0.2300		నూతలపాటి రవి కుమార్ (వెంకటసుబ్బయ్య)	141	138	140	137, 177	
370	'140-1'	0.80	0.8000	పట్టా	చిట్టాబత్తిన వారిజ (హరికృష్ణ)	141	121	117, 118, 119, 120	138, 139	
371	140-2	2.05	0.5800	పట్టా	మోదేపల్లి శ్రీహర్ష (హరిబాబు)	141	121	117, 118, 119, 120	138, 139	
372			0.5700		మోదేపల్లి శ్రీవాత్సవ (హరిబాబు)	141	121	117, 118, 119, 120	138, 139	
373			0.9000		మోదేపల్లి మనోజ్ కుమార్ (కోటేశ్వరరావు)	141	121	117, 118, 119, 120	138, 139	
374	'142'	1.45	0.4500	పట్టా	ఎందేటి రమేష్ బాబు (మల్లయ్య)	143	117	143	144	
375			1.0000		ఎందేటి జయమ్మ (వెంకట శేషయ్య)	143	117	143	144	
376	'143 '	3.78	0.6700	పట్టా	ఎందేటి వెంకట శేషయ్య (మల్లయ్య)	154	115	109	142	
377			0.6500		మారెబోయిన వెంకటేశ్వర్లు (బలరామయ్య)	154	115	109	142	
378			0.2000		ఇతరులు	154	115	109	142	
379			0.6700		నక్కల వెంకటేశ్వర్లు (వెంకట సుబ్బయ్య)	154	115	109	142	
380			0.5600		దాసరి రమణమ్మ (తిరుపాలు)	154	115	109	142	
381			0.7300		నక్కల యలమందయ్య (చిన సుబ్బయ్య)	154	115	109	142	
382			0.3000		పూలగంగు సునీత (శ్రీహరి)	154	115	109	142	
383	'144'	5.76	0.7200	పట్టా	మారుబోయిన పుష్పమ్మ (వెంకటేశ్వర్లు)	150	148	142	149	
384			0.7200		మారుబోయిన బలరామయ్య (చంద్రయ్య)	150	148	142	149	
385			0.8200		తోడేటి శ్రీనివాసులు (సంజీవయ్య)	150	148	142	149	
386			2.2300		తోడేటి నాగేశ్వరరావు (శ్రీరాములు)	150	148	142	149	
387			1.2700		ఇతరులు	150	148	142	149	
388	145	2.15	0.2000	పట్టా	మారుబోయిన పుష్పమ్మ (వెంకటేశ్వర్లు)	148	139	142	146	
389			0.2000		మారుబోయిన బలరామయ్య (చంద్రయ్య)	148	139	142	146	
390			0.6100		కొమరగిరి మనోహర్ (మాలాద్రి)	148	139	142	146	
391			1.1400		మారెబోయిన వెంకటేశ్వర్లు (బలరామయ్య)	148	139	142	146	
392	146 '	2.44	0.2800	పట్టా	తోడేటి శ్రీనివాసులు (సంజీవయ్య)	148	136, 137	145	176	
393			0.2900		తోడేటి శ్రీనివాసులు (సంజీవయ్య)	148	136, 137	145	176	
394			0.9300		దుంపా సుజాత (భాస్కర్ రెడ్డి)	148	136, 137	145	176	
395			0.9400		గుండుబోయిన పద్మావతి (భాస్కర్)	148	136, 137	145	176	
396	148'	2.92	0.6500	పట్టా	మారుబోయిన పుష్పమ్మ (వెంకటేశ్వర్లు)	149	146	144	147	
397			0.6300		మారుబోయిన బలరామయ్య (చంద్రయ్య)	149	146	144	147	
398			0.0200		ఇతరులు	149	146	144	147	
399			1.6200		కొమరగిరి మధుస్ కుమార్ (మాలాద్రి)	149	146	144	147	
400	149'	3.96	3.4700	పట్టా	పమిడి పద్మజ (కోటేశ్వరరావు)	149	146	144	147	
401			0.4900		తోడేటి శ్రీనివాసులు (సంజీవయ్య)	174	148	144	174	
402	'150'	4.80	0.4500	పట్టా	తోడేటి చిన కొండయ్య (రమణయ్య)	172	144	153	171	
403			0.1100		తోడేటి తిరుపతి (వెంకయ్య)	172	144	153	171	
404			1.4000		తోడేటి నారాయణ (వెంకటేశ్వర్లు)	172	144	153	171	
405			1.0000		తోడేటి హరిబాబు (వెంకటేశ్వర్లు)	172	144	153	171	
406			0.7500		తోడేటి నాగేశ్వరరావు (శ్రీరాములు)	172	144	153	171	
407			0.3900		తోడేటి మురళి (సంజీవులు)	172	144	153	171	
408			0.4100		తోడేటి పద్మావతి (వెంకట నారాయణ)	172	144	153	171	
409			0.2900		తోడేటి పెద్దకొండయ్య (రామస్వామి)	172	144	153	171	
410	'151 '	2.14	0.7100	పట్టా	చీకుర్తి పద్మావతి (బాలయ్య)	152	143	154	144	తాటిచెట్లు
411			0.7100		నక్కల వెంకటేశ్వర్లు (నరసింహం)	152	143	154	144	
412			0.6000		పూలగంగు సునీత (శ్రీహరి)	152	143	154	144	
413			0.1200		ఇతరులు	152	143	154	144	
414	'152 '	2.02	1.0100	పట్టా	ఎందేటి రమేష్ బాబు (మల్లయ్య)	153	151	154	144, 150	
415			1.0100		ఇతరులు	153	151	154	144,150	
416	'153'	3.88	1.0000	పట్టా	నక్కల లక్ష్మి (వెంకటేశ్వర్లు)	157	152	154	172	తాటిచెట్లు, మామిడి చెట్లు-1
417			0.5625		నక్కల సింహాద్రి (సుధాకర్)	157	152	154	172	
418			0.5625		నక్కల కిషోర్ (సుధాకర్)					
419			1.6200		నక్కల బాలక్రిష్ణయ్య (అదెయ్య)	157	152	154	172	
420			0.1350		ఇతరులు	157	152	154	172	
421	'154'	2.62	0.0700	పట్టా	మోదేపల్లి కోటేశ్వరరావు (చిన కొండయ్య)	155	143	108, 107, 105	151, 152, 153	తాటిచెట్లు
422			0.2100		నూతలపాటి కోటపనాయుడు (కొండయ్య)	155	143	108, 107, 105	151, 152, 153	
423			0.0700		మోదేపల్లి హరిబాబు (చిన కొండయ్య)	155	143	108, 107, 105	151, 152, 153	
424			0.0700		నూతలపాటి శ్రీకృష్ణ (వెంకటసుబ్బయ్య)	155	143	108, 107, 105	151, 152, 153	
425			0.0700		నూతలపాటి వెంకట సాయి శివప్రసాద్ (వెంకటసుబ్బయ్య)	155	143	108, 107, 105	151, 152, 153	
426			0.0700		నూతలపాటి రవి కుమార్ (వెంకటసుబ్బయ్య)	155	143	108, 107, 105	151, 152, 153	
427			0.0600		ఇతరులు	155	143	108, 107, 105	151, 152, 153	
428			2.0000		గోళ్ళ మల్లిఖార్జునరావు (పుల్లయ్య)	155	143	108, 107, 105	151, 152, 153	
429	155'	1.63	0.4050	పట్టా	అవధానం హిరణ్మయి (శేషాద్రి)	159	157	154	158	తాటిచెట్లు
430			0.4050		అవధానం శ్రీహర్ష మై గా తల్లి శైలజ (శేషాద్రి)	159	157	154	158	
431			0.8200		కామల వెంకటేశ్వర్లు (వెంకట సుబ్బయ్య)	159	157	154	158	

(మిగతా V పేజీలో...)

(...IV పేజీ తరువాయి)

432	'159'	3.32	1.5000	పట్టా	మారుబోయిన నాగేశ్వరరావు (మాలకొండయ్య)	160	155	102	158	తాటిచెట్లు
433			1.8200		కాసుల నరసయ్య (వెంకట సుబ్బయ్య)	160	155	102	158	
434	160'	23.96	0.7600	పట్టా	నక్కల శ్రీనివాసులు (వెంకయ్య)	రాపూరు	159	100, 99, 98	9, 64, 161 బోరు	మామిడి, బావి-2, బావి-2
435			0.3800		నక్కల క్రిష్ణ (రమణయ్య)	రాపూరు	159	100, 99, 98	9, 64, 161	
436			0.5600		నక్కల వినోద్ కుమార్ (భాస్కరరావు)	రాపూరు	159	100, 99, 98	9, 64, 161	
437			1.5000		నక్కల వేణుగోపాల్ (రమణయ్య)	రాపూరు	159	100, 99, 98	9, 64, 161	
438			1.1400		పోలుగంగు శ్రీనివాసులు (యలమందయ్య)	రాపూరు	159	100, 99, 98	9, 64, 161	
439			0.8700		ఇతరులు	రాపూరు	159	100, 99, 98	9,64, 161	
440			0.3800		నక్కల వేణుగోపాల్ (రమణయ్య)	రాపూరు	159	100, 99, 98	9, 64, 161	
441			0.7600		నక్కల జ్యోతి (వేణు గోపాల్)	రాపూరు	159	100, 99, 98	9, 64, 161	
442			0.4500		నక్కల జ్యోతి (వేణు గోపాల్)	రాపూరు	159	100, 99, 98	9, 64, 161	
443			3.0000		పోలుగంగు ప్రమీల (పోలుగంగు శ్రీనివాసులు)	రాపూరు	159	100, 99, 98	9, 64, 161	
444			2.1300		వేల్పుల సుబ్బారావు (శంకరయ్య)	రాపూరు	159	100, 99, 98	9, 64, 161	
445			2.1300		వేల్పుల రమేష్ (శంకరయ్య)	రాపూరు	159	100, 99, 98	9, 64, 161	
446			2.4500		ఎందేటి రమేష్ బాబు (మల్లయ్య)	రాపూరు	159	100, 99, 98	9,64,161	
447			4.9500		చీకుర్తి శివ ప్రసాద్ (బాలయ్య)	రాపూరు	159	100, 99, 98	9, 64, 161	
448			2.5000		ఎందేటి జయమ్మ (వెంకట శేషయ్య)	రాపూరు	159	100, 99, 98	9, 64, 161	
449	'161'	1.34	0.6700	పట్టా	పోలుగంగు శ్రీనివాసులు (యలమందయ్య)	రాపూరు	160	160	162	మామిడి
450			0.6700		పోలుగంగు వెంకటరమణయ్య (యలమందయ్య)	రాపూరు	160	160	162	
451	'162'	7.64	1.3300	పట్టా	బిట్రగుంట వెంకటరమణయ్య (రాఘవరాజు)	రాపూరు	964	161	163	మామిడి తోట, బోరు బావి-1
452			2.5800		పోలుగంగు శ్రీనివాసులు (యలమందయ్య)	రాపూరు	964	161	163	
453			2.4100		పోలుగంగు వెంకటరమణయ్య (యలమందయ్య)	రాపూరు	964	161	163	
454			1.3200		శ్రీబండ్లమాంబ దేవి	రాపూరు	964	161	163	
455	'163'	9.45	2.3600	పట్టా	జాలాది పద్మావతి (వెంకటేశ్వరరావు)	రాపూరు	9,62,963	162	164	మామిడి
456			2.3700		బిట్రగుంట వెంకటరమణయ్య (రాఘవరాజు)	రాపూరు	9, 62, 963	162	164	
457			4.7200		శ్రీబండ్లమాంబ దేవి	రాపూరు	9,62,963	162	164	
458	'165'	3.63	0.1300	పట్టా	తోడేటి చిన కొండయ్య (రమణయ్య)	961	194	962	960	మామిడి
459			0.5000		తోడేటి తిరపతి (వెంకయ్య)	961	194	962	960	
460			0.5800		తోడేటి నారాయణ (వెంకటేశ్వర్లు)	961	194	962	960	
461			0.5000		తోడేటి హరిబాబు (వెంకటేశ్వర్లు)	961	194	962	960	
462			0.4750		తోడేటి నాగేశ్వరరావు (శ్రీరాములు)	961	194	962	960	
463			0.4750		తోడేటి సుబ్బారావు (శ్రీరాములు)	961	194	962	960	
464			0.6100		ఇతరులు	961	194	962	960	
465			0.3600		తోడేటి పెద్దకొండయ్య (రామస్వామి)	961	194	962	960	
466	'167'	1.33	0.3200	పట్టా	ఇతరులు	963	168	168	166	
467			1.0100		చౌటూరు ప్రసాద్ (వెంకటేశ్వర్లు)	963	168	168	166	
468	'168'	0.98	0.9800	పట్టా	వబ్బనబోయిన అక్కయ్య (వెంకయ్య)	964	169	158	167	బావి-1
469	'169'	4.31	1.1500	పట్టా	ముదనల సుబ్బారావు (ముత్యాలు)	168	171	158	192	
470			0.4600		నూతలపాటి జయమ్మ (వెంకయ్య)	168	171	158	192	
471			0.4250		వబ్బనబోయిన అక్కయ్య (వెంకయ్య)	168	171	158	192	
472			0.5650		నూతలపాటి రమణమ్మ (రవి)	168	171	158	192	
473			0.6600		తోడేటి సుబ్బారావు (శ్రీరాములు)	168	171	158	192	
474			1.0500		నూతలపాటి అన్నపూర్ణ (లక్ష్మీనరసనాయుదు)	168	171	158	192	
475	'170'	0.52	0.3200	పట్టా	అట్ల సుబ్రమణ్యం (సుబ్బారాయుడు)	169	కాలువ	కాలువ	కాలువ	
476			0.2000		రాపూరి వెంకట సుబ్బయ్య (కొండయ్య)	169	కాలువ	కాలువ	కాలువ	
477	'172-1'	0.68	0.6800	పట్టా	ఇతరులు	కాలువ	153	153	150	
478	'172-2'	1.13	1.1300	పట్టా	నక్కల శోభన్ బాబు (అదెయ్య)	కాలువ	153	153	150	
479	'174-1'	3.69	1.2325	పట్టా	నక్కల శోభన్ బాబు (అదెయ్య)	కాలువ	కాలువ	150	188	
480			0.7900		నక్కల బాలక్రిష్ణయ్య (అదెయ్య)	కాలువ	కాలువ	150	188	
481			1.3300		తోడేటి సుబ్బారావు (శ్రీరాములు)	కాలువ	కాలువ	150	188	
482			0.3375		ఇతరులు	కాలువ	కాలువ	150	188	
483	'174-2'	0.24	0.2400	పట్టా	తోడేటి నాగేశ్వరరావు (శ్రీరాములు)	కాలువ	కాలువ	150	188	
484	176'	3.48	0.8700	పట్టా	తోడేటి నారాయణ (వెంకటేశ్వర్లు)	కాలువ	కాలువ	147, 146	కాలువ	
485			0.8700		ఇతరులు	కాలువ	కాలువ	147,146	కాలువ	
486			0.6600		నమాధి చంద్రశేఖర్ (వెంకట శేషయ్య)	కాలువ	కాలువ	147, 146	కాలువ	
487			0.4200		కొమరగిరి మనోహర్ (మాల్యాద్రి)	కాలువ	కాలువ	147, 146	కాలువ	
488			0.6600		నమాధి శ్రీనివాసులు (రమణయ్య)	కాలువ	కాలువ	147, 146	కాలువ	
489	'178-2'	1.38	0.8800	పట్టా	రాయిని కోటేశ్వరి (సుబ్బారావు)	కాలువ	కాలువ	136	184	
490			0.5000		ఇతరులు	కాలువ	కాలువ	136	184	
491	180'	2.21	0.1950	పట్టా	రాయని సుబ్బరత్నమ్మ (వెంకటనారాయణ)	కాలువ	133	కాలువ	181	
492			0.4000		రాయని వెంకటమ్మ (శ్రీను)	కాలువ	133	కాలువ	181	
493			0.4000		రాయిని సుబ్బారావు (సుబ్బయ్య)	కాలువ	133	కాలువ	181	
494			0.1950		రాయని పాపారావు (చినపిచ్చయ్య)	కాలువ	133	కాలువ	181	
495			0.2750		రాయని సుబ్బారావు (చెంచయ్య)	కాలువ	133	కాలువ	181	
496			0.2750		రాయని శ్రీను (చెంచయ్య)	కాలువ	133	కాలువ	181	
497			0.4700		ఇతరులు	కాలువ	133	కాలువ	181	
498	181'	3.80	0.3100	పట్టా	రాయని సుబ్బరత్నమ్మ (వెంకటనారాయణ)	కాలువ	కాలువ	180	182, కాలువ బోరు బావి-1	మామిడి మొక్కలు, బావి-1,
499			0.3500		ఇతరులు	కాలువ	కాలువ	180	182, కాలువ	
500			0.8100		రాయని పాపారావు (చినపిచ్చయ్య)	కాలువ	కాలువ	180	182, కాలువ	
501			1.3000		మానం వెంకట్రావు (వెంకయ్య)	కాలువ	కాలువ	180	182, కాలువ	
502			0.1000		రాయని సుబ్బారావు (చెంచయ్య)	కాలువ	కాలువ	180	182, కాలువ	
503			0.1000		రాయని శ్రీను (చెంచయ్య)	కాలువ	కాలువ	180	182, కాలువ	
504			0.2075		రాయని చెంచు పాపయ్య(పుల్లయ్య)	కాలువ	కాలువ	180	182, కాలువ	
505			0.2075		రాయని సుబ్బారావు (పుల్లయ్య)	కాలువ	కాలువ	180	182, కాలువ	
506			0.2075		రాయని శీనయ్య (పుల్లయ్య)	కాలువ	కాలువ	180	182, కాలువ	
507			0.2075		రాయని శేషయ్య (పుల్లయ్య)	కాలువ	కాలువ	180	182, కాలువ	
508	182'	0.58	0.2900	పట్టా	రాయని సుబ్బరత్నమ్మ (వెంకటనారాయణ)	184,178	181	181	181	
509			0.2900		రాయని పాపారావు (చినపిచ్చయ్య)	184, 178	181	181	181	
510	'184-1'	0.84	0.2100	పట్టా	రాయని శేషయ్య (పుల్లయ్య)	కాలువ	కాలువ	178	కాలువ	తాటిచెట్లు
511			0.2100		రాయని చెంచు పాపయ్య (పుల్లయ్య)	కాలువ	కాలువ	178	కాలువ	
512			0.2100		రాయని సుబ్బారావు (పుల్లయ్య)	కాలువ	కాలువ	178	కాలువ	
513			0.2100		రాయని శీనయ్య (పుల్లయ్య)	కాలువ	కాలువ	178	కాలువ	
514	'184-2'	0.61	0.6100	పట్టా	ధన్యాసి రాములమ్మ (సుబ్బారావు)	కాలువ	కాలువ	178	కాలువ	
515	'186'	0.72	0.3600	పట్టా	నక్కల వినోద్ కుమార్ (భాస్కరరావు)	కాలువ	187	187	కాలువ	
516			0.3600		నక్కల హరికృష్ణ (భాస్కరరావు)	కాలువ	187	187	కాలువ	
517	'187'	3.24	1.9600	పట్టా	నక్కల రమణమ్మ (రామయ్య)	కాలువ	184	188	185	-
518			0.6400		నక్కల వినోద్ కుమార్ (భాస్కరరావు)	కాలువ	184	188	185	
519			0.6400		నక్కల హరికృష్ణ (భాస్కరరావు)	కాలువ	184	188	185	
520	'188-1'	2.28	2.2800	పట్టా	నక్కల శ్రీనివాసులు (వెంకయ్య)	189	176	174	187	
521	'188-2'	1.62	0.5400	పట్టా	రాయిని రమణయ్య (పుల్లయ్య)	189	176	174	187	
522			0.5400		రాయని పిచ్చయ్య (చిన్నయ్య)	189	176	174	187	
523			0.5400		పొట్లూరి శ్రీనివాసులు (రమణయ్య)	189	176	174	187	
524	'191'	0.75	0.3500	పట్టా	ముదనల శేషయ్య (వెంకయ్య)	194	190	192	195	
525			0.2500		ముదనల వెంకటేశ్వర్లు (వెంకయ్య)	194	190	192	195	
526			0.1200		నక్కల సుజాత (సుధాకర్)	194	190	192	195	
527			0.0300		ఇతరులు	194	190	192	195	
528	195'	0.97	0.2200	పట్టా	తోడేటి తిరపతి (వెంకయ్య)	196	కాలువ	191, 194	కాలువ	-
529			0.1000		మానికొండ కృష్ణవేణి (రంగారావు)	196	కాలువ	191, 194	కాలువ	
530			0.3300		పమిడి పద్మజ (కోటేశ్వరరావు)	196	కాలువ	191, 194	కాలువ	
531			0.3000		మానికొండ కృష్ణవేణి (రంగారావు)	196	కాలువ	191, 194	కాలువ	
532			0.0200		ఇతరులు	196	కాలువ	191, 194	కాలువ	
533	196-1'	2.04	0.5100	పట్టా	తోడేటి చిన కొండయ్య (రమణయ్య)	197	195	194	కాలువ	బావి
534			0.2200		తోడేటి వెంకటేశ్వర్లు (రోశయ్య)	197	195	194	కాలువ	
535			0.3000		తోడేటి నారాయణ (వెంకటేశ్వర్లు)	197	195	194	కాలువ	
536			0.5000		గవిని చెంచమ్మ (శ్రీనివాసులు)	197	195	194	కాలువ	
537			0.5100		తోడేటి పెద్దకొండయ్య (రామస్వామి)	197	195	194	కాలువ	
538	'196-2'	0.57	0.5700	పట్టా	రాయని సుబ్బారావు (పాపయ్య)	197	195	194	కాలువ	మామిడి, బావి-2
539	'197'	4.56	2.3900	పట్టా	తోడేటి తిరపతి (వెంకయ్య)	959	196	960	కాలువ	
540			0.5000		కొమరగిరి తిరపతమ్మ (జయరాముడు)	959	196	960	కాలువ	
541			0.5900		నక్కల రామకృష్ణ (రామయ్య)	959	196	960	కాలువ	
542			0.2900		నక్కల వినోద్ కుమార్ (భాస్కరరావు)	959	196	960	కాలువ	
543			0.2900		నక్కల హరికృష్ణ (భాస్కరరావు)	959	196	960	కాలువ	
544			0.2500		చౌటూరి రాములు (అంకయ్య)	959	196	960	కాలువ	
545			0.2500		ఇతరులు	959	196	960	కాలువ	
546	'200-1'	1.41	0.3200	పట్టా	రాయని పాపారావు (కేతయ్య)	201	203	199	202	
547			0.4400		రాయని బుజ్జమ్మ (యానాదయ్య)	201	203	199	202	
548			0.5000		అచ్చి సులోచన (ప్రసాద్)	201	203	199	202	
549			0.1500		రాయిని సుధాకర్ (పాపారావు)	201	203	199	202	
550	'200-1అ	0.66	0.1600	పట్టా	రాయిని సుధాకర్ (పాపారావు)	201	203	199	202	
551			0.2500		దేవళ్ళ శ్రావణి (బాబురావు)	201	203	199	202	
552			0.2500		రాయిని కొండమ్మ (తిమ్మారావు)	201	203	199	202	
553	'200-2'	0.28	0.2800	పట్టా	ఇతరులు	201	203	199	202	
554	'202'	1.39	0.2300	పట్టా	రాయని సుబ్బారావు (తిమ్మయ్య)	201	203	200	చేపూరు చెరువు	
555			0.2200		రాయని సుబ్బారావు (పాపయ్య)	201	203	200	చేపూరు చెరువు	
1192			1.1500		షైనీదు హరిబాబు (వెంతయ్య)	5,32, 939	రుద్రకోట గ్రామము	530, 534	5,88, 589	మామిడి చేట్లు
1193	'532 '	4.44	0.5000	పట్టా	మాతనబోయిన జయలక్ష్మమ్మ (వెంకట సుబ్బయ్య)	868	531	939	587	మామిడి, బోరు బావి -3, బావి -1
1194			1.5000		మాతనబోయిన వెంకట ప్రసాద్ (వెంకట సుబ్బయ్య)	868	531	939	587	
1195			2.4400		ఇతరులు	868	531	939	587	
1196	534'	4.62	1.8800	పట్టా	ఉప్పుటూరి రమణయ్య (వెంకటసుబ్బయ్య)	5,33, 537	530	524 259	, 5,31, 939	మామిడి చేట్లు బావి , టెంకాయ చెట్లు
1197			0.7700		ఉప్పుటూరి లక్ష్మమ్మ (వెంకటసుబ్బయ్య)	5,33, 537	530	524, 259	5,31, 939	
1198			0.7700		ఉప్పుటూరి శేషయ్య (వెంకట సుబ్బయ్య)	5,33, 537	530	524, 259	5,31, 939	
1199			0.8900		ఇతరులు	5,33, 537	530	524, 259	5,31, 939	
1200			0.3100		ఉప్పుటూరిరమణయ్య (వెంకటసుబ్బయ్య)	5,33, 537	530	524, 259	5,31, 939	
1201	'536'	0.78	0.1200	పట్టా	ఉప్పుటూరి రమణయ్య (వెంకటసుబ్బయ్య)	537	527	524	535	
1202			0.1400		ఉప్పుటూరి లక్ష్మమ్మ (వెంకటసుబ్బయ్య)	537	527	524	535	
1203			0.1300		ఉప్పుటూరి శేషయ్య (వెంకట సుబ్బయ్య)	537	527	524	535	
1204			0.3900		ఉప్పుటూరి వెంకయ్య (వెంకట సుబ్బయ్య)	537	527	524	535	
1205	'543-2'	2.10	0.1500	పట్టా	యల్లంటి కోటమ్మ (కోటయ్య)	351	540	కాలువ	542, 545, 547	
1206			0.9000		ఎల్లంటి కోటమ్మ (కోటయ్య)	351	540	కాలువ	542, 545, 547	
1207			0.1300		లేళ్లపల్లి వెంకాయమ్మ (చెన్నయ్య)	351	540	కాలువ	542, 545,547	
1208			0.9200		ఇతరులు	351	540	కాలువ	542, 545,547	
1209	'545-1'	1.21	0.6100	పట్టా	లేళ్లపల్లి కొండయ్య (అంకయ్య)	547	544	543	552	
1210			0.6000		ఇతరులు	547	544	543	552	
1211	'546'	3.60	1.4000	పట్టా	చేవూరి యాకోబు (వెంకట సుబ్బయ్య)	547	545	545	5,52, 551	
1212			0.2900		వాడినాల నాగయ్య (వెంకటసుబ్బయ్య)	547	545	545	5,52, 551	
1213			1.9100		ఇతరులు	547	545	545	5,52, 551	
1214	'547'	3.60	1.5000	పట్టా	చేవూరి యాకోబు (వెంకట సుబ్బయ్య)	5,48, 551	5,45, 546	543	551	
1215			0.2000		గౌదపేరు దయమ్మ (లజార్)	5,48, 551	5,45, 546	543	551	
1216			0.5000		చేవూరు సుమతి (సంగీతరావు)	5,48, 551	5,45, 546	543	551	
1217			0.6000		చేవూరు కొండయ్య (ఇస్సాక్)	5,48, 515	5,45, 546	543	551	
1218			0.6000		చేవూరి గంగయ్య (ఇస్సాక్)	5,48, 551	5,45, 546	543	551	
1219			0.2000		అక్కిలిగుంట రాగమ్మ (బాలయ్య)	5,48, 551	5,45, 546	543	551	
1220	'548'	2.36	0.2900	పట్టా	గుండెమడుగుల సుబ్బమ్మ(యాకోబు)	549	547	543	551	
1221			0.5800		గౌదపేరు దయమ్మ (లజార్)	549	547	543	551	
1222			0.2900		అక్కిలగుంట వెంకమ్మ (మాలకొందయ్య)	549	547	543	551	
1223			0.6000		శెట్టిపల్లి మరియమ్మ (వెంకటేశ్వర్లు)	549	547	543	551	
1224			0.6000		ఇతరులు	549	547	543	551	
1225	'549'	2.00	0.8100	పట్టా	పున్నేపల్లి లక్ష్మమ్మ (పెద్దయ్య)	3,45, 346	5,48, 551	543	550	
1226			0.6900		పున్నేపల్లి లింగయ్య (కొందయ్య)	3,45, 346	5,48, 551	543	550	
1227			0.5000		పత్రి శివయ్య (కోటేశ్వరరావు)	3,45, 346	5,48, 551	543	550	
1228	'551'	5.20	1.0900	పట్టా	శెట్టిపల్లి వెంకటేశ్వర్లు (వెంకయ్య)	5,49, 550	5,47, 552	548	553	
1229			0.6900		రాయని హనుమంత రావు(పాపారావు)	5,49, 550	5,47, 552	548	553	
1230			2.2300		చేవూరు దానియేలు (తోటయ్య)	5,49, 550	5,47, 552	548	553	
1231			0.6900		రాయని శ్రీదేవి (వెంకటేశ్వర రావు)	5,49,550	5,47,552	548	553	
1232			0.1300		దేవళ్ల శ్రీనివాసులు (పెద్ద వెంకయ్య)					
1233			0.1075		ఇతరులు	5,49, 550	5,47, 552	548	553	
1234			0.2625		నారుబోయిన పున్నమ్మ(రమేష్)	5,49, 550	5,47, 552	548	553	
1235	555'	9.25	4.6600	పట్టా	దొడ్ల శేషారెడ్డి (రామచంద్రారెడ్డి)	5,56, 564	5,67, 869	554	566	మామిడి చెట్లు, బోర్‌బావి బావి టెంకాయ చెట్లు, పెద్ద
1236			3.0900		ఐరుపూరు వాణీదేవి (వెంకయ్య)	5,56, 564	5,67, 869	554	566	
1237			1.5000		ఐరుపూరి గోకుల్ మనిదీప్ చౌదరి మై.గా స్రవంతి(జనార్ధన్)	5,56, 564	5,67, 869	554	566	
1238	566'	5.40	1.7700	పట్టా	నూతలపాటి కోటప నాయుడు(కొండయ్య)	5,64, 565	569	555,567	570	మామిడి చెట్లు, కరెంటు పోలు, బోర్‌బావి, బావి-2
1239			0.6200	పట్టా	నూతలపాటి శ్రీకృష్ణ (వెంకటసుబ్బయ్య)	5,64, 565	569	555,567	570	
1240			0.6200	పట్టా	నూతలపాటి వెంకట సాయి శివప్రసాద్ (వెంకటసుబ్బయ్య)	5,64, 565	569	555,567	570	
1241			0.6200	పట్టా	నూతలపాటి రవి కుమార్ (వెంకటసుబ్బయ్య)	5,64,565	569	555,567	570	
1242			0.8900	పట్టా	మోదేపల్లి శ్రీహర్ష(హరిబాబు)	5,64,565	569	555,567	570	
1243			0.8800	పట్టా	మోదేపల్లి శ్రీవాత్సవ(హరిబాబు)	5,64, 565	569	555,567	570	
1244	'569'	3.16	0.5500	పట్టా	అక్కిలగుంట చిన్నయ్య(రామయ్య)	5,66, 570	860	567	859	మామిడి చెట్లు-12
1245			0.7900		గుండెమడుగుల సుబ్బమ్మ (యాకోబు)	5,66, 570	860	567	859	
1246			0.7900		గౌదపేరు దయమ్మ (లజార్)	5,66, 570	860	567	859	
1247			0.1950		అక్కిలగుంట వెంకమ్మ (మాలకొందయ్య)	5,66, 570	860	567	859	
1248			0.0700		అక్కిలిగుంట రాగమ్మ(బాలయ్య)	5,66, 570	860	567	859	
1249			0.7650		ఇతరులు	5,66, 570	860	567	859	
1250	587'	5.65	4.4900	పట్టా	గండికోట వెంకటమ్మ (కొండయ్య)	867	588, 589, 870	532	872	బావి,బోర్ బావి-2, వేప చెట్లు
1251			1.1600		మాతనబోయిన వెంకట ప్రసాద్ (వెంకట సుబ్బయ్య)	867	588, 589, 870	532	872	
1252	'588 '	2.96	1.5600	పట్టా	కేతిరెడ్డి రామక్రిష్టారెడ్డి (రమణారెడ్డి)	587	567	531	589	మామిడి చెట్లు
1253	'589 '	9.72	1.4000		కేతిరెడ్డి సుబ్బారెడ్డి (రమణారెడ్డి)	587	567	531	589	
1254			2.4400	పట్టా	కేతిరెడ్డి రామక్రిష్టారెడ్డి (రమణారెడ్డి)	530	870	రుద్రకోట గ్రామము	587, 588,531	మామిడి చెట్లు, కరెంటు పోలు, టెంకాయ చెట్లు, ఫెన్సింగ్పోలు, నిమ్మ కాయ చెట్లు, సపోటా, జమ చెట్లు - అరటి చెట్లు - ట్రాన్స్ఫార్మర్- 1, బోరు-3, షెడ్డు-3
1255			4.3350		కేతిరెడ్డి శ్రీనివాసులురెడ్డి (రమణారెడ్డి)	530	870	రుద్రకోట గ్రామము	587, 588,531	
1256			2.6000		కేతిరెడ్డి సుబ్బారెడ్డి (రమణారెడ్డి)	530	870	రుద్రకోట గ్రామము	587, 588,531	
1257			0.3450		గండవరపు వాసుదేవరెడ్డి (సుబ్బారెడ్డి)	530	870	రుద్రకోట గ్రామము	587, 588,531	
1258	'590-1'	4.58	1.1150	పట్టా	వాకా ఆదెమ్మ (ఓబులు రెడ్డి)	873	రుద్రకోట గ్రామము	871	874	బావి, బోరు బావి-1 ,
1259			1.3350		వాకా వెంకట కృష్ణారెడ్డి (వెంకట సుబ్బారెడ్డి)	875	రుద్రకోట గ్రామము	871	874	
1260			2.1300		ఇతరులు	877	రుద్రకోట గ్రామము	871	874	
1261	'590-2 '	3.60	0.4000	పట్టా	వాకా ఆదెమ్మ (ఓబులు రెడ్డి)	879	రుద్రకోట గ్రామము	871	874	బోరు బావి-1, ట్రాన్స్ఫార్మర్-1,
1262			0.3250		వాకా వెంకట కృష్ణారెడ్డి (వెంకట సుబ్బారెడ్డి)	881	రుద్రకోట గ్రామము	871	874	
1263			2.8750		ఇతరులు	883	రుద్రకోట గ్రామము	871	874	
1264	'659-1 '	3.46	0.3600	పట్టా	మర్రిబోయిన కోటేశ్వరరావు (వీరాస్వామి)	6,54, 655	660	656, 658, 661	652	
1265			0.3600		మర్రిబోయిన వెంకమ్మ(వీరాస్వామి)	6,54, 655	660	656, 658,661	652	
1266			0.7900		బొందు పెంచాలమ్మ	6,54, 655	660	656, 658,661	652	
1267			0.8500		మానం వెంకటేశ్వర్లు (పోతయ్య)	6,54, 655	660	656, 658,661	652	
1268			1.1000		మానం మల్లికార్జున (పోతయ్య)	6,54, 655	660	656, 658,661	652	
1269	'659-2 '	0.84	0.4200	పట్టా	గద్దగుంట హరిక్రిష్ణ (గద్దగుంట వెంకయ్య)	6,54, 655	660	656, 658,661	652	
1270			0.4200		గద్దగుంట మాలకొందయ్య (రాగయ్య)	6,54, 655	660	656, 658,661	652	
1271	'660 '	1.85	0.3450	పట్టా	స్వర్ణ వెంకటేశ్వర్లు (మాలకొందయ్య)	659	661	661	652	
1272			0.5000		పెనుమల వెంకటేసు (కొందయ్య)	659	661	661	652	
1273			0.5000		బొందు హరిబాబు (నారయ్య)	659	661	661	652	
1274			0.5050		బొందు వెంకట వరసయ్య(నారయ్య)	659	661	661	652	
1275	'661 '	3.54	3.5400	పట్టా	వానపాల వెంకంరాజు (పిచ్చిరాజు)	658	662	657	652, 659,660	జమాయిల్ చెట్లు
1276	'667 '	2.70	1.3500	పట్టా	కొట్టుబోయిన అంకయ్య(రాగయ్య)	705	666	668	657	
1277			1.0900		మర్రిబోయిన కోటేశ్వర రావు(కోటయ్య)	705	666	668	657	
1278			0.2600		ఇతరులు	705	666	668	657	
1279	'688-1'	1.38	0.7400	పట్టా	గద్దగుంట వెంకటేశ్వర్లు (రమణయ్య)	690	695	687 720	689, 693,694	
1280			0.1300		కమతం శంకరయ్య (కోటయ్య)	690	695	687 720	689, 693,694	
1281			0.3800		కమతం కరుణాకర రావు(కోటయ్య)	690	695	687 720	689, 693,694	
1282			0.1300		కమతం శ్రీనువాసులు (కోటయ్య)	690	695	687 720	689, 693,694	
1283	'688-2'	0.80	0.1700	పట్టా	స్వర్ణ చెంచమ్మ (కొండయ్య)	690	695	687 720	689, 693,694	
1284			0.2500		కమతం శంకరయ్య (కోటయ్య)	690	695	687 720	689, 693,694	
1285			0.2600		కమతం శ్రీనువాసులు (కోటయ్య)	690	695	687 720	689, 693,694	
1286			0.1200		ఇతరులు	690	695	687 720	689, 693,694	
1287	'691-1'	1.02	0.5100	పట్టా	గద్దగుంట శ్రీనివాసులు (చిన మాలకొందయ్య)	719	698	690 693 692	7,17,718	
1288			0.2500		దేవనబోయిన ప్రకాశరావు(వెంకయ్య)	719	698	690 693 692	7,17,718	
1289			0.2600		బొల్లాపల్లి మోహన్ కుమార్(కొండయ్య)	719	698	690 693 692	7,17,718	
1290	'691-2'	0.86	0.4300	పట్టా	దేవనబోయిన ప్రకాశరావు(వెంకయ్య)	719	698	690 693 692	7,17,718	
1291			0.4300		బొల్లాపల్లి మోహన్ కుమార్(కొండయ్య)	719	698	690 693 692	7,17,718	
1292	'693'	2.70	1.3500	పట్టా	ఉప్పలపాటి అరుణమ్మ (వెంకటరామరాజు)	690	695	694	692, 696,697	
1293			1.3500		కాకర్లపూడి వెంకట్రామమ్మ (శేషంరాజు)	690	695	694	692, 696, 697	
1294	'694 '	1.16	0.5800	పట్టా	ఉప్పలపాటి అరుణమ్మ (వెంకటరామరాజు)	689	695	688	693	
1295			0.5800		కాకర్లపూడి వెంకట్రామమ్మ (శేషంరాజు)	689	695	688	693	
1296	'696-1'	1.12	1.1200	పట్టా	షైక్ రసూల్ సాహెబ్(ఖాజా సాహెబ్)	692	695	693	697	పత్తి
1297	'696-2 '	0.51	0.5100	పట్టా	నిమ్మకాయల సుశీలమ్మ(రమణయ్య)	692	695	693	697	పత్తి
1298	697-2'	0.78	0.1700	పట్టా	కాకు సింహాద్రి (వెంకటస్వామి)	691	695	69,26,93, 696	699	
1299			0.6100		నల్లావుల శేషగిరి (వెంకటేశ్వర్లు)	691	695	69,26,93, 696	699	
1300	699'	3.48	1.0200	పట్టా	నిమ్మకాయల రవికుమార్ (రమణయ్య)	698	700	697	7,01,717	
1301			0.9800		నల్లావుల వెంకటేశ్వర్లు(సోమయ్య)	698	700	697	7,01,717	
1302			1.0000		నిమ్మకాయల రమణయ్య(సోమయ్య)	698	700	697	7,01,717	
1303			0.4800		ఇతరులు	698	700	697	7,01,717	
1304	'700 '	2.63	0.5200	పట్టా	నల్లావుల వెంకయ్య (చిన రాగయ్య)	701	695	697	704	
1305			0.1900		నల్లావుల శివరామమ్మ (వెంకటేశ్వర్లు)	701	695	697	704	
1306			0.5300		గద్దగుంట మాలకొందయ్య (చినమాలకొందయ్య)	701	695	697	704	
1307			0.1900		నల్లావుల వెంకటేశ్వర్లు (సోమయ్య)	701	695	697	704	
1308			1.2000		ఇతరులు	701	695	697	704	
1309	'701'	4.78	0.1100	పట్టా	నల్లవుల రమణమ్మ (సోమయ్య)	703	700	699	702	
1310			0.3300		నల్లావుల శివరామమ్మ (వెంకటేశ్వర్లు)	703	700	699	702	
1311			1.2000		కమతం శంకరయ్య (కోటయ్య)	703	700	699	702	
1312			1.1900		కమతం కరుణాకర రావు(కోటయ్య)	703	700	699	702	
1313			1.1900		కమతం శ్రీనువాసులు (కోటయ్య)	703	700	699	702	
1314			0.7600		నల్లావుల వెంకటేశ్వర్లు (సోమయ్య)	703	700	699	702	
1315	'702 '	1.24	0.5800	పట్టా	నల్లావుల శివరామమ్మ (వెంకటేశ్వర్లు)	703	700	701	7,04,705	
1316			0.6600		నల్లావుల వెంకటేశ్వర్లు (సోమయ్య)	703	700	701	7,04,705	
1317	'706'	3.99	0.7500	పట్టా	నల్లావుల మమత (వెంకట సుబ్బయ్య)	707	705	715	650	తాటిచెట్లు
1318			1.3300		నల్లావుల మహాలక్ష్మి (వెంకటేశ్వర్లు)	707	705	715	650	
1319			0.3300		పొంతం శేషమ్మ (రమణయ్య)	707	705	715	650	
1320			0.2500		ఇతరులు	707	705	715	650	
1321			0.6650		నల్లావుల పద్మ (వెంకటేశ్వర్లు)	707	705	715	650	
1322			0.6650		నల్లావుల వెంకట సుప్రియ(వెంకటేశ్వర్లు)	707	705	715	650	
1323	'707 '	3.46	0.5800	పట్టా	గద్దగుంట రమణయ్య(రాగయ్య)	708	706	714	650	జామాయిల్
1324			0.5700		గద్దగుంట వెంకటేశ్వర్లు (పెదమలకొందయ్య)	708	706	714	650	
1325			0.3800		గద్దగుంట మాలకొందయ్య (చినమాలకొందయ్య)	708	706	714	650	
1326			0.6000		గద్దగుంట వెంకటేశ్వర్లు (చిన మాలకొందయ్య)	708	706	714	650	
1327			1.1600		కమతం శంకరయ్య (కోటయ్య)	708	706	714	650	
1328			0.1700		ఇతరులు	708	706	714	650	
1329	'708-2'	1.10	0.5500	పట్టా	పొనుగోటి సిద్దయ్య (చెంచయ్య)	6,48, 709	65,07, 07,714	713	649	చిన్న గుడిసె
1330			0.5500		పొనుగోటి బ్రహ్మయ్య (చెంచయ్య)	648, 709	650, 707,714	713	649	
1331	'709 '	3.70	0.9150	పట్టా	పత్రి వెంకట శేషయ్య(తిరుపతి)	648	708	710	648	
1332			2.2300		Corporation India Pvt Ltd (MD లక్ష్మం రాజు వెంకటరామ మూర్తిరాజు)	648	708	710	648	
1333			0.5550		ఇతరులు	648	708	710	648	
1334	'710'	5.04	0.9800	పట్టా	నల్లావుల సూర్య నారాయణ(వెంకయ్య)	647, 648	713	711	709	
1335			4.0600		Ms V E S Corporation India Pvt Ltd (MD లక్ష్మం రాజు వెంకటరామ మూర్తిరాజు)	647, 648	713	711	709	
1336	'711 '	1.78	0.8800	పట్టా	నల్లావుల ఆదిశేషమ్మ(వెంకయ్య)	647	713	712	710	
1337			0.9000		ఇతరులు	647	713	712	710	
1338	'712 '	1.87	0.9300	పట్టా	దేవనబోయిన కృష్ణమూర్తి (వెంకయ్య)	647	713	718	711	మామిడి
1339			0.9400		ఇతరులు	647	713	718	711	
1340	'714'	5.03	1.1400	పట్టా	కాకు వెంకట స్వామి(కొండయ్య)	713	706, 715	716	707	
13.41			0.7500		కమతం శంకరయ్య (కోటయ్య)	714	706, 716	716	707	
1342			0.7500		కమతం కరుణాకర రావు(కోటయ్య)	715	706, 717	716	707	
1343			0.7500		కమతం శ్రీనువాసులు (కోటయ్య)	716	706, 718	716	707	
1344			0.5700		కాకు వేణు(అయ్యన్న)	717	706, 719	716	707	
1345			0.5700		కాకు సురేష్ కుమార్(అయ్యన్న)					
1346			0.5000		ఇతరులు	718	706, 720	716	707	
1347	715	12.00	0.5000	పట్టా	బొందు భాస్కరరావు (రామయ్య)	7,14,716	7,05,703	717	706	
1348			0.4400		కుట్టుబోయిన సుబ్బమ్మ(కోటయ్య)	7,14, 716	7,05, 703	717	706	
1349			1.1900		స్వర్ణ నరసింహమూర్తి (మాలకొందయ్య)	7,14, 716	7,05, 703	717	706	
1350			0.5500		కుట్టుబోయిన కవిత (శ్రీనువాసులు)	7,14, 716	7,05, 703	717	706	
1351			1.4500		గద్దగుంట వెంకటేశ్వర్లు (చిన మాలకొందయ్య)	7,14, 716	7,05, 703	717	706	
1352			0.5900		స్వర్ణ రాజేశ్వరి (కొండయ్య)	7,14, 716	7,05, 703	717	706	
1353			0.5000		బొల్లాపల్లి శ్రీవాణి (చంద్రరావు)	7,14, 716	7,05, 703	717	706	
1354			0.5900		స్వర్ణ సూర్యప్రకాశరావు (మాలకొండయ్య)	7,14, 716	7,05, 703	717	706	
1355			1.8200		గుమ్మ సుమలత (సుధాకర్)	7,14, 716	7,05, 703	717	706	
1356			0.5600		కుట్టుబోయిన సుజాత(నారాయణ)	7,14, 716	7,05, 703	717	706	
1357			0.5600		కుట్టుబోయిన కిషోర్(రమణయ్య)	7,14, 716	7,05, 703	717	706	
1358			1.5500		పొంతం శేషమ్మ (రమణయ్య)	7,14, 716	7,05, 703	717	706	
1359			1.7000		ఇతరులు	7,14,716	7,05,703	717	706	
1360	717-1'	1.01	0.2500	పట్టా	నల్లావుల వెంకయ్య (చిన రాగయ్య)	7,16, 718	701	691, 698, 699	701, 703, 715	
1361			0.2500		గద్దగుంట శ్రీనివాసులు (చిన మాలకొందయ్య)	7,16, 718	701	691, 698, 699	701, 703, 715	
1362			0.1700		కమతం కరుణాకర రావు(కోటయ్య)	7,16, 718	701	691, 698,699	701, 703,715	
1363			0.1700		కమతం శ్రీనువాసులు (కోటయ్య)	7,16, 718	701	691, 698,699	701, 703,715	
1364			0.1700		ఇతరులు	7,16, 718	701	691, 698,699	701, 703,715	
1365	'717-2 '	0.76	0.1000	పట్టా	నల్లావుల వెంకయ్య (చిన రాగయ్య)	7,16, 718	701	691, 698,699	701, 703,715	
1366			0.6600		గద్దగుంట శ్రీనివాసులు (చిన మాలకొందయ్య)	7,16, 718	701	691, 698,699	701, 703,715	
1367	'717-3 '	0.39	0.3900	పట్టా	ఇతరులు	7,16, 718	701	691, 698,699	701, 703,715	
1368	'717-4 '	0.14	0.1400	పట్టా	ఇతరులు	7,16, 718	701	691, 698,699	701, 703,715	
1369	'774-1 '	1.42	0.2300	పట్టా	పొనుగోటి అక్కమ్మ (మాలకొందయ్య)	6,77, 773	951	952	775	
1370			0.9500		పొనుగోటి చిన బ్రహ్మయ్య(చెంచయ్య)	6,77,773	951	952	775	
1371			0.2400		ఇతరులు	6,77,773	951	952	775	
1372	'774-2 '	0.53	0.2700	పట్టా	కొల్లి లింగయ్య (నాగులు)	6,77,773	951	952	775	
1373			0.2600		కొల్లి ఆదినారాయణ (జంగయ్య)	6,77,773	951	952	775	
1374	'775 '	2.60	1.0000	పట్టా	ప్రళయ కావేరి రమణమ్మ (శ్రీను)	67,66, 77,773	951	774	776	పత్తి
1375			1.6000		తుమ్మ సింగయ్య (పిచ్చయ్య)	67,66, 77, 773	951	774	776	
1376	'776'	1.60	0.1600	పట్టా	శెట్టిపల్లి వేమయ్య (నరసయ్య)	676	777	775, 951	777	
1377			0.8000		బొజ్జా కొండమ్మ (నాగరాజు)	676	777	775, 951	777	
1378			0.6400		బచ్చు వినయ కుమారి(శ్రీనివాసులు)	676	777	775, 951	777	
1379	'777'	2.47	0.1500	పట్టా	నిమ్మకాయల హజరత్తమ్మ(శ్రీను)	676	950	775, 951	778	మామిడి చెట్లు, బీడు భూమి,
1380			1.2300		బచ్చు వినయ కుమారి(శ్రీనివాసులు)	676	950	775, 951	778	
1381			1.0100		చెట్టిపల్లి శాంతమ్మ (వేమయ్య)	676	950	775, 951	778	
1382			0.0800		ఇతరులు	676	950	775,951	778	
1383	'778 '	1.48	1.0000	పట్టా	నిమ్మకాయల హజరత్తమ్మ(శ్రీను)	676	950	777	7,79, 940	పత్తి
1384			0.4800		ఇతరులు	676	950	777	7,79,940	
1385	'779 '	1.83	1.8300	పట్టా	వలివర్తి ఉమారాణి (శ్రీనివాసరాజు)	676	948	778	780	పత్తి
1386	'780 '	3.16	0.8600	పట్టా	నల్లావుల రాగమ్మ (మునుస్వామి)	676	948	779	7,81, 782	
1387			1.0800		కాకు జాలమ్మ (అయ్యన్న)	676	948	779	7,81, 782	
1388			0.6100		పొనుగోటి మాధవరావు (కొండయ్య)	676	948	779	7,81, 782	
1389			0.6100		పొనుగోటి రామారావు (కొండయ్య)					
1390	'781'	0.32	0.1600	పట్టా	పొనుగోటి మాల కొండయ్య(ఆదియ్య)	780	948	780	782	
1391			0.1600		పొనుగోటి చిన్న నరసమ్మ(మాల్యాద్రి)	780	948	780	782	
1392	'782'	3.05	0.2300	పట్టా	నల్లావుల రాగమ్మ (మునుస్వామి)	676	948	780, 781	783	
1393			1.8250		పొనుగోటి మాల కొండయ్య(ఆదియ్య)	676	948	780, 781	783	
1394			0.4150		పొనుగోటి చిన్న నరసమ్మ(మాల్యాద్రి)	676	948	780, 781	783	
1395			0.5800		ఇతరులు	676	948	780,781	783	
1396	'783'	2.08	1.0400	పట్టా	నిమ్మకాయల గాంగులు(వెంకయ్య)	676	948	782	7,84, 785	
1397			1.0400		పొనుగోటి చిన్న నరసమ్మ(మాల్యాద్రి)	676	948	782	7,84, 785	
1398	'784'	3.05	1.5100	పట్టా	దేవనబోయిన మురళీ కృష్ణ(కృష్ణమూర్తి)	6,72, 676	7,85, 786	783	6,71, 787	
1399			1.5400		ఇతరులు	6,72, 676	7,85, 786	783	6,71, 787	
1400	'785 '	0.85	0.3700	పట్టా	వంజ తిరుపాలు (కొండయ్య)	784	948	948, 783	786	
1401			0.4800		గొల్లపోలు వెంకటేశ్వర్లు (అంకయ్య)	784	948	948, 783	786	

(మిగతా IX పేజీలో...)

(...VIII పేజీ తరువాయి)

1402	'786'	4.90	0.5200	పట్టా	నల్లపుల లక్ష్మీ లావణ్య (వేణు)	78,47,87, 788	814	785, 948	8,12, 813	పత్తి
1403			0.6200		వంజ తిరుపాలు (కొండయ్య)	78,47,87, 788	814	785, 948	8,12, 813	
1404			1.9900		గొల్లపోలు వెంకటేశ్వర్లు (అంకయ్య)	78,47,87, 788	814	785, 948	8,12, 813	
1405			0.9900		యద్దల ఆదిశేషయ్య (వెంకయ్య)	78,47,87, 788	814	785, 948	8,12, 813	
1406			0.7000		నల్లావుల పద్మ (సురయ్య)	78,47,87, 788	814	785, 948	8,12, 813	
1407			0.0800		ఇతరులు	78,47,87, 788	814	785, 948	8,12, 813	
1408	'787'	1.04	1.0400	పట్టా	నల్లావుల ప్రమీలమ్మ (వెంకటస్వామి)	671	786	784	788	పత్తి
1409	'788-1'	1.32	1.3200	పట్టా	గుమ్మ సుమలత (సుదాకర్)	671	786	787	7,89, 812	పత్తి
1410	'788-2'	0.24	0.2400	పట్టా	గుమ్మ సుమలత (సుదాకర్)	671	786	787	7,89, 812	పత్తి
1411	'788-3'	1.26	0.3100	పట్టా	నల్లపుల వెంకటేశ్వర్లు (వెంకటసుబ్బయ్య)	671	786	787	7,89, 812	పత్తి
1412			0.6300		నల్లావుల రమణయ్య (వెంకయ్య)	671	786	787	7,89, 812	
1413			0.3200		నల్లావుల యానాదులు (వెంకటరామయ్య)	671	786	787	7,89, 812	
1414	'788-4'	0.07	0.0700	పట్టా	గుమ్మ సుమలత (సుదాకర్)	671	786	787	7,89, 812	పత్తి
1415	'789-1'	0.84	0.8400	పట్టా	ఇతరులు	6,71,793	812	788	811	పత్తి
1416	'789-2'	0.80	0.6400	పట్టా	ఐమ్మ శ్రీనివాసులు (మాలకొండయ్య)	6,71,793	812	788	811	పత్తి
1417			0.2600		ఇతరులు	6,71,793	812	788	811	
1418	'789-4'	0.56	0.3600	పట్టా	కాకు వరమ్మ (వెంకటస్వామి)	6,71,793	812	788	811	పత్తి
1419			0.1900		గుమ్మ సుమలత (సుదాకర్)	6,71,793	812	788	811	
1420			0.0200		ఇతరులు	6,71,793	812	788	811	
1421	'790'	0.97	0.9700	పట్టా	నల్లావుల కోటిలింగం (వెంకటసుబ్బయ్య)	798	811	7,89, 671	791	పత్తి
1422	'791'	2.09	0.3900	పట్టా	ఇతరులు	793	8,10, 811	790	792	పత్తి
1423			0.1800		నల్లావుల కోటిలింగం (వెంకటసుబ్బయ్య)	798	8,10, 811	790	792	
1424			0.3300		స్వర్ణ చిన్నమ్మ (పోలయ్య)					
1425			0.0200		ఇతరులు	793	8,10, 811	790	792	
1426			0.6100		పొనుగోటి మాల్యాద్రి (పోలయ్య)	793	8,10, 811	790	792	
1427			0.6100		పొనుగోటి మాలకొండయ్య(పోలయ్య)	793	8,10, 811	790	792	
1428	'792'	2.72	0.6500	పట్టా	కట్టుబోయిన సుబ్బమ్మ(పోలయ్య)	793	810	791	8,02, 803	పత్తి
1429			1.1000		నిమ్మకాయల లక్ష్మమ్మ (పున్నయ్య)	793	810	791	8,02, 803	
1430			0.2000		పేరం రమణమ్మ (వెంకయ్య)	793	810	791	8,02, 803	
1431			0.6100		స్వర్ణ చిన్నమ్మ (పోలయ్య)					
1432			0.1600		ఇతరులు	793	810	791	8,02,803	
1433	'793'	1.60	1.5250	పట్టా	కట్టుబోయిన సుజాత (నారాయణ)	6,71,795	792	7,90,791	794	పత్తి
1434			0.0750		ఇతరులు	6,71,795	792	7,90,791	794	
1435	'794'	1.26	1.2600	పట్టా	పేరం రమణమ్మ (వెంకయ్య)	7,95, 798	882	793	8,00, 798	పత్తి
1436	'796'	1.34	0.5800	పట్టా	నల్లావుల రమణయ్య (వెంకయ్య)	6,62, 670	671	671	7,95, 797	పత్తి
1437			0.7600		బొందు వెన్నమ్మ (నరసింహం)	6,62, 670	671	671	7,95, 797	
1438	'798'	1.71	0.8600	పట్టా	B Y వనజాక్షి (యలమందయ్య)	662	794	797	7,99, 800	పత్తి
1439			0.5000		గొల్ల వెంకట అనంత నారాయణ(శేషగిరిరావు)					
1440			0.3500		గొల్ల శ్రీనివాసరావు (శేషగిరి రావు)	662	794	797	7,99, 800	
1441	'799-1'	0.48	0.4800	పట్టా	కట్టా ఆదిలక్ష్మమ్మ (హనుమంతరావు)	662	800	798	8,01, 930	పత్తి
1442	'799-2'	0.14	0.0700	పట్టా	కొల్లి మాల్యాద్రి (లింగయ్య)	662	800	798	8,01, 930	పత్తి
1443			0.0700		కొల్లి మల్లేశ్వరి (రమణయ్య)	662	800	798	8,01, 930	
1444	'799-3'	0.33	0.1650	పట్టా	కొల్లి మాల్యాద్రి (లింగయ్య)	662	800	798	8,01, 930	పత్తి
1445			0.1650		కొల్లి మల్లేశ్వరి (రమణయ్య)	662	800	798	8,01, 930	
1446	'800'	1.30	0.6500	పట్టా	B Y వనజాక్షి (యలమందయ్య)	799	794	798	8,01, 802	పత్తి
1447			0.1500		గొల్ల శ్రీనివాసరావు (శేషగిరి రావు)					
1448			0.5000		పల్లపులను వెంకట రాధారాణి (మారుతిప్రసాద్)	799	794	798	8,01, 802	
1449	'801'	4.97	4.9700	పట్టా	వానపాల నరసాదేవి (వెంకటనరసింహారావు)	930	804	800, 802	931	తాటిచెట్లు
1450	'802-1'	1.94	0.4700	పట్టా	గడ్డగుంట వెంకటేశ్వర్లు (చిన మాలకొండయ్య)	800	803	792, 796,794	8,01, 804	పత్తి
1451			0.4250		కోట వెంకట సుబ్బమ్మ (సుబ్బయ్య)	800	803	792, 796,794	8,01, 804	
1452			0.5000		పొందం మాల్యాద్రి (చిన సుబ్బయ్య)	800	803	792, 796,794	8,01, 804	
1453			0.5450		చింతలపూడి వెంకట చంద్రశేఖర్(రమణయ్య)					
1454	'803-1'	0.44	0.4400	పట్టా	నల్లావుల సుబ్బాయమ్మ(కోటయ్య)	802	809	8,10, 792	804	పత్తి
1455	'803-2'	1.80	1.8000	పట్టా	వానపాల విజయలక్ష్మి (వెంకటేశ్వరాజు)	802	809	810, 792	804	జామాయిలు ప్లాంటింగ్
1456	'805'	6.10	1.1500	పట్టా	నల్లావుల వరప్రసాద్ (వెంకట సుబ్బయ్య)	806	902	894	8,04,931	మామిడి చెట్లు
1457			4.9500		నల్లావుల వరప్రసాద్ (వెంకట సుబ్బయ్య)	808	902	894	8,04,931	
1458	'810-1'	0.95	0.9500	పట్టా	ఉప్పాల మురళీకృష్ణ (వెంకటేశ్వర్లు)	7,91, 792	809	811, 812	803	
1459	'810-2'	2.44	2.4400	పట్టా	ఉప్పాల మురళీకృష్ణ (వెంకటేశ్వర్లు)	7,91, 792	809	811, 812	803	
1460	'812'	6.08	1.3600	పట్టా	నల్లావుల కోటేశ్వర రావు(వెంకయ్య)	7,89, 811	8,17, 813	786	810	జామాయిల్
1461			1.3600		నల్లావుల పద్మ (చిన్నయ్య)	7,89, 811	8,17, 813	786	810	
1462			1.3600		నల్లావుల సూర్య నారాయణ(వెంకయ్య)	7,89, 811	8,17, 813	786	810	
1463			0.5000		నల్లావుల తిరుపతి రావు (వెంకయ్య)	7,89, 811	8,17, 818	786	810	
1464			1.5000		ఇతరులు	7,89,811	8,17,813	786	810	
1465	'823-1'	1.04	1.0400	పట్టా	యద్దల మాల కొండయ్య(వెంకయ్య)	8,22, 947	945	946	824	
1466	'823-2'	4.93	0.9600	పట్టా	నల్లావుల వేణు (వెంకటస్వామి)	8,22, 947	945	946	824	
1467			0.6400		స్వర్ణ తిరుపతి రావు (చంద్రయ్య)	8,22, 947	945	946	824	
1468			0.6400		స్వర్ణ వెంకటేశ్వర్లు (చంద్రయ్య)	8,22, 947	945	946	824	
1469			0.6400		స్వర్ణ సుబ్బమ్మ (మాలకొండయ్య)	8,22, 947	945	946	824	
1470			1.0800		యద్దల మాల కొండయ్య (వెంకయ్య)	8,22, 947	945	946	824	
1471			0.9700		నల్లావుల వెంకట సుబ్బయ్య (వెంకటస్వామి)	8,22,947	945	946	824	
1472	'824-1'	4.65	1.1500	పట్టా	నల్లావుల పేరయ్య (వెంకట సుబ్బయ్య)	81,88,19, 822	827	823	826	తాటిచెట్లు
1473			2.1400		నల్లావుల రమణమ్మ (వెంకయ్య)	81,88,19, 822	827	823	826	
1474			0.5700		నల్లావుల వెంకట సుబ్బయ్య (వెంకటస్వామి)	81,8 8,19, 822	827	823	826	
1475			0.5600		నల్లావుల వేణు (వెంకటస్వామి)	81,88,19, 822	827	823	826	
1476			0.2100		ఇతరులు	81,88,19, 822	827	823	826	
1477	'824-2'	3.58	1.2000	పట్టా	నల్లావుల పేరయ్య (వెంకట సుబ్బయ్య)	81,88,19, 822	827	823	826	తాటిచెట్లు
1478			1.1900		నల్లావుల రమణమ్మ (వెంకయ్య)	81,88,19, 822	827	823	826	
1479			1.1900		నల్లావుల వేణు (వెంకటస్వామి)	81,88,19, 822	827	823	826	
1480	'826'	8.70	2.6000	పట్టా	నల్లావుల సులోచన (రవికుమార్)	822	826	824	891	సోలార్స్
1481			1.1000		ఇతరులు	822	826	824	891	
1482	'827'	6.80	2.2600	పట్టా	నల్లావుల పేరయ్య (వెంకట సుబ్బయ్య)	8,24, 823	8,29, 835	944	826	
1483			2.1600		నల్లావుల రమణమ్మ (వెంకయ్య)	8,24, 823	8,29, 835	944	826	
1484			1.1400		నల్లావుల వెంకట సుబ్బయ్య (వెంకటస్వామి)	8,24, 823	8,29, 835	944	826	
1485			1.1300		నల్లావుల వేణు (వెంకటస్వామి)	8,24,8 23	8,29, 835	944	826	
1486			0.1100		ఇతరులు	8,24, 823	8,29, 835	944	826	
1487	'829'	8.70	0.3500	పట్టా	వానపాల వెంకట రాజు(పిచ్చిరాజు)	827	8,30, 941	828	835	జామాయిల్
1488			2.5000		చేవనబోయిన పున్నమ్మ(సుబ్బయ్య)	827	8,30, 941	828	835	
1489			0.0250		చేవనబోయిన శ్రీనివాసులు(బంగారు)	827	8,30, 941	828	835	
1490			0.0250		చేవనబోయిన సుబ్బారావు(వెంకయ్య)	827	8,30, 941	828	835	
1491			0.7500		కొల్లిపర నరేష్ బాబు (వెంకటకోటేశ్వరరావు)	827	8,30, 941	828	835	
1492			0.7500		కొల్లిపర వీరవెంకట మహేంద్ర(కృష్ణప్రసాద్)	827	8,30, 941	828	835	
1493			0.7500		కొల్లిపర హరికృష్ణమహేష్ కుమార్(నాగేశ్వరరావు)	827	8,30, 941	828	835	
1494			0.7500		కొల్లిపర వెంకట ప్రేమకుమార్ (సత్యనారాయణ)	827	8,30, 941	828	835	
1495			2.8000		సొమకాల సందీప్ (బ్రహ్మయ్య)	827	8,30, 941	828	835	
1496	'834'	6.90	2.7400	పట్టా	వాకా భాస్కరరెడ్డి (క్రిష్ణారెడ్డి)	835	833	830	936	మామిడి చెట్లు జామాయిల్, వేపాకు చెట్లు
1497			0.2400		బోనముక్కల వేణుకారెడ్డి (నాగిరెడ్డి)	835	833	830	936	
1498			2.5000		చిట్టిబత్తిన వీరబాబు (కొండయ్య)	835	833	830	936	
1499			0.7100		ముండ్లపాటి వెంకటేశ్వర్లు(రంగయ్య)	835	833	830	936	
1500			0.7100		ముండ్లపాటి వెంకటేశ్వర్లు(రంగయ్య)	835	833	830	936	
1501	'836'	3.19	2.1200	పట్టా	వానపాల వెంకటరాజు(పిచ్చిరాజు)	837	936	835	838	
1502			1.0700		చేవనబోయిన శంకరయ్య(పున్నయ్య)	837	936	835	838	
1503	'837'	6.68	6.6800	పట్టా	నిక్కిదల సౌజన్య(వీరాస్వామి)	890	836	826, 835	8,39, 840	
1504	'839-1'	7.75	3.8800	పట్టా	చేవనబోయిన శంకరయ్య(పున్నయ్య)	837	841	838, 847	840	జామాయిల్
1505			1.9900		ఐమ్మ శ్రీనివాసులు (సుబ్బరాయుడు)	837	841	838, 847	840	
1506			0.2800		ఐమ్మ రమేష్ (సుబ్బరాయుడు)	837	841	838, 847	840	
1507			1.6000		కోసంటి మురళీకృష్ణ (మాలకొండయ్య)	837	841	838, 847	840	
1508	839-2'	2.84	0.1000	పట్టా	నల్లావుల సూర్య నారాయణ(వెంకయ్య)	837	841	838, 847	840	జామాయిల్
1509			0.1000		బత్తుల విజయ కుమార్(నరసయ్య)	837	841	838, 847	840	
1510			0.1000		నల్లావులసూర్య నారాయణ(వెంకయ్య)	837	841	838, 847	840	
1511			0.6500		చేవనబోయిన కృష్ణమూర్తి (వెంకయ్య)					
1512			1.6900		ఇతరులు	837	841	838, 847	840	
1513	'841'	9.20	2.0000	పట్టా	గుండ్లపల్లి శంకరయ్య(నరసింహం)	842	847	839	845 846	
1514			7.2000		గోతంబోయిన శాంత కుమారి(సుబ్రహ్మణ్యం)	842	847	839	845 846	
1515	'842'	7.10	7.1000	పట్టా	ఇతరులు	615 898	841	840	615 617	
1516	'845'	13.76	7.0000	పట్టా	నాగసూరి కృష్ణమూర్తి(పున్నయ్య)	615 617 913	846	841	927 928	
1517			1.1000		చల్లా బాలమురళి (సిద్దయ్య)	615 913 617	846	841	927 928	
1518			1.1200		చల్లా లక్ష్మమ్మ (సిద్దయ్య)	616 913 617	846	841	928 928	
1519			0.8425		ఆత్మకూరి ప్రకాశం (ఆనందరావు)	617 913 617	846	841	929 928	
1520			0.4525		పచ్చిపాల లక్ష్మీ నారాయణ (మాలకొండయ్య)	618 913 617	846	841	930 928	
1521			0.7075		ఇతరులు	619 913 617	846	841	931 928	
1522			0.8425		ఆత్మకూరి స్వామిదాసు (యానాదయ్య)	620 913 617	846	841	932 928	
1523			0.8425		ఆత్మకూరి మందరరావు (యానాదయ్య)	621 913 617	846	841	933 928	
1524			0.8425		ఆత్మకూరి దేవదానం (యానాదయ్య)	622 913 617	846	841	934 928	
1525	'846'	14.50	1.8100	పట్టా	నాగసూరి కృష్ణమూర్తి (పున్నయ్య)	845	847	841	928	
1526			1.1800		చల్లా లక్ష్మమ్మ(సిద్దయ్య)	845	847	841	928	
1527			1.8000		బాపట్ల రాజేశ్వరి (పున్నయ్య)	845	847	841	928	
1528			2.6000		పచ్చిపాల మహేంద్ర (రోశయ్య)	845	847	841	928	
1529			0.4000		పచ్చిపాల లక్ష్మీ నారాయణ (మాలకొండయ్య)	845	847	841	928	
1530			1.8000		యాలపల్లి నరసింహం (నారయ్య)	845	847	841	928	
1531			1.6100		Ms VES Corporation India Pvt Ltd (MD లక్ష్మంరాజు వెంకట రామ మూర్తిరాజు)					
1532			2.2100		ఇతరులు	845	847	841	928	
1533			0.8900		బూది పుల్లమ్మ (రోశయ్య)	845	847	841	928	
1534	'870'	7.74	0.9000	పట్టా	కేతిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి(రమణారెడ్డి)	5,87, 872	రుద్రకోట గ్రామము	589	871	వేప చెట్లు-1, బోరు బావి-1, రావిచెట్టు, బోరు బావి-1, transformer
1535			4.8400		గండవరపు వాసుదేవ రెడ్డి(సుబ్బారెడ్డి)	5,87, 873	రుద్రకోట గ్రామము	589	871	
1536			2.0000		గండికోట వెంకయ్య (వెంకట సుబ్బయ్య)	5,87, 874	రుద్రకోట గ్రామము	589	871	
1537	'886'	4.25	4.2500	పట్టా	కోడూరి రఘునాథ రావు(రామయ్య)	887	201	611	607, 608,609	మామిడి చెట్లు- టేకుచెట్లు చింతాయ చెట్లు-, ఐత్తాయి కరెంటు పోలు, ఫెన్సింగ్, బావి-1, జామాయిల్
1538	'890'	5.08	4.2250	పట్టా	నల్లావుల సులోచన (రవికుమార్)	891	840	837	888	మామిడి చెట్లు
1539			0.8850		ఇతరులు	891	840	837	888	
1540	'891'	18.23	18.2300	పట్టా	నల్లపుల రవికుమార్ (వెంకటసుబ్బయ్య)	8,92, 893	890	825, 826	889	మామిడి చెట్లు
1541	'902'	14.00	7.0000	పట్టా	కాకర్లపూడి పద్మ (శ్రీనివాసరాజు)	931	901	805, 894	903	మామిడి చెట్లు
1542			7.0000		ఉప్పలపాటి పద్మ (వెంకటరాజు)	931	901	805, 895	904	
1543	'936'	11.08	5.4100	పట్టా	దావిసెట్టి సులోచన (శ్రీనివాసులు)	836, 838	937	834	847	మామిడి చెట్లు
1544			3.0400		వాకా పద్మావతి (భాస్కరరెడ్డి)	836, 839	937	834	847	
1545			2.6300		వాకా భాస్కరరెడ్డి (క్రిష్ణారెడ్డి)	836, 840	937	834	847	
1546	'937'	5.16	5.1600	పట్టా	వాకా పద్మావతి (భాస్కరరెడ్డి)	936	832	832, 833	847	మామిడి చెట్లు
	మొత్తం	1312.58	1312.58							

2018 భూసేకరణ , పునరావాసము, పున: స్థాపనలో నిష్పాక్షిక నష్ట పరిహారము పొందే హక్కు పారదర్శకత చట్టం (2018 లోని 22 చట్టం) ద్వారా సవరించబడిన విధముగా 2013 భూసేకరణ, పునరావాసము, పున:స్థాపనలో నిష్పాక్షిక నష్ట పరిహారము పొందే హక్కు పారదర్శకత చట్టం (2013 లో 30 వ చట్టం) సెక్షన్ 10 (ఎ) ప్రకారము "గుడ్లూరు మండలము చేవూరు గ్రామము నందు పారిశ్రామిక కూడలి/పరిశ్రమలు స్థాపించుట"సామాజిక ప్రభావ అంచనా ప్రకటనకు మినహాయింపు ఇవ్వబడినది.సదరు పై తెలిపిన భూ సేకరణకు సంబంధించిన భూముల యందు లభ్యమగు బొగ్గు గనులు, యినుప ఖనిజం, వలక రేక ఇతర ఖనిజములు ఏవేని సదరు భూమి యందు జరుపు త్రవ్వకం సమయములో బయల్పడిన పక్షంలో సదరు భూమిని తీసుకున్న ఉద్దేశ్యము నెరవేరుటకు ఉపయోగాయుక్తమైనంత మేరకు మాత్రమే సదరు ఖనిజములను ఉపయోగించుకొనబడును.

సం/- హరి నారాయణన్.యం, కలెక్టరు మరియు జిల్లా మేజిస్ట్రేట్,
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు.

ఔను.. నిజం గెలుస్తోంది

- అందుకే జైలులో చంద్రబాబు: మంత్రి అంబటి
- 40 ఏళ్లుగా నిజాన్ని సమాధి చేశారు
- 17ఏ పట్టుకుని ఎందుకు వేలాడుతున్నారు?



సాక్షి, అమరావతి: మాజీ సీఎం చంద్రబాబు రాజకీయాల్లోకి వచ్చినప్పటి నుంచి నిజాలను పాతాళంలోకి తొక్కేశారని జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు పేర్కొన్నారు. ఇప్పుడు నిజం గెలుస్తున్నందువల్లే ఆయన జైల్లో ఉన్నారని చెప్పారు. 'నిజం గెలవాలి' పేరుతో నారా భువనేశ్వరి చేపట్టనున్న పాదయాత్రపై అంబటి స్పందించారు. నిజం గెలవాలని కోరుకునేవారు సెక్షన్ 17ఏ పట్టుకుని ఎందుకు వేలాడుతున్నారని ప్రశ్నించారు. తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో అంబటి గురువారం మీడియాతో మాట్లాడారు. ఆయన ఏమన్నారంటే...

నారా భవిష్యత్తుకే గ్యారెంటీ లేదు..

చంద్రబాబు రాజకీయాల్లోకి వచ్చిన నాటి నుంచి దాదాపు 40 ఏళ్లుగా మరుగునపడ్డ నిజాలను అందరూ తెలుసుకోవాలి. కాంగ్రెస్ నుంచి టీడీపీలో చేరిపోయి నిజాల్ని అధఃపాతాళానికి తొక్కేసిన వ్యక్తి చంద్రబాబు. ఎన్టీఆర్‌కు వెన్నుపోటు పొడిచి పార్టీని లాక్కున్న తర్వాత అన్ని వ్యవస్థల్లోకి తన మనుషులను చొప్పించి నిజాల్ని తొక్కేశారు. మేనేజ్‌మెంట్‌లో ఆయన సిద్ధహస్తుడు. ఇవాళ నిజం గెలిచి చూపిస్తోంది కాబట్టే ఆయన జైల్లోకి వెళ్లారు. నిజం గెలవాల్సింది న్యాయస్థానాల్లో! అది రోడ్ల మీద కాదన్న విషయం భువనేశ్వరి, లోకేశ్ తెలుసుకుంటే మంచిది. చంద్రబాబు అరెస్ట్ అయితే గుండెలు పగిలి మరణించారనడం పెద్ద జోక్. అవినీతి బాబును అరెస్టు చేస్తే ఎక్కడైనా గుండెలు పగులుతాయా? మరణించిన వారి కుటుంబాలను బాలకృష్ణ పరామర్శిస్తానని ప్రకటిస్తే భువనేశ్వరి ఎందుకు తెరపైకి వచ్చారు? నందమూరి వారసుల్ని నారా వారు ఇంకా తొక్కుతూనే ఉన్నారన్నది నిజం కాదా? నారా కుటుంబం భవిష్యత్తుకే గ్యారంటీ లేదు. ఇక వారు ప్రజలకేం గ్యారంటీ ఇస్తారు?.

అరెస్టుతో ఎన్నో ఆత్మలకు శాంతి..

చంద్రబాబు అరెస్టైతే 105 మంది గుండెలు పగిలి చనిపోయారంటూ పచ్చ మీడియాలో సానుభూతి సృష్టించే ఎత్తుగడలకు తెర తీశారు. అయితే ప్రజలు ఎక్కడా భావోద్వేగానికి గురి కావడం లేదు. నిజం గెలవడం ప్రారంభమైన తర్వాత, చంద్రబాబు అరెస్టయిన తర్వాత ఎన్టీఆర్, హరికృష్ణ ఆత్మలతో పాటు వంగవీటి మోహనరంగా, పింగళి దశరథ్‌రామ్ ఆత్మలు శాంతిస్తున్నాయి. గోదావరి పుష్కరాల్లో మరణించిన 29 మంది ఆత్మలు శాంతిస్తున్నాయి. కందుకూరులో తొక్కిసలాటలో చనిపోయిన 8 మంది ఆత్మలు శాంతిస్తున్నాయి. గుంటూరులో చనిపోయిన వారి ఆత్మలకు శాంతి లభిస్తోంది.

ఆందోళన అంతా నాటకం

చంద్రబాబు ఆరోగ్యంపై ఆయన కుటుంబ సభ్యుల ఆందోళన అంతా ఒక నాటకం. నిజానికి ఆయన సంపూర్ణ ఆరోగ్యంతో ఉన్నట్లు ఏసీబీ కోర్టు ఎదుట హాజరు పరిచినప్పుడు వెల్లడైంది. చంద్రబాబు తనకు పాతిక, ముప్పై ఏళ్లుగా ఆరోగ్య సమస్యలున్నాయని మాత్రమే చెప్పారు కానీ కొత్తగా అనారోగ్యమేదీ లేదని తెలిపారనేది గుర్తించాలి.


ఎన్టీఆర్‌పై కుట్ర పాపమే బాబుకు జైలు

- మంత్రి కారుమూరి నాగేశ్వరరావు



సాక్షి, విశాఖపట్నం: ఎన్టీఆర్, లక్ష్మీపార్వతీపై చంద్రబాబు, టీడీపీ చేసిన కుట్ర పాపమే చంద్రబాబుకు శాపంగా మారిందని మంత్రి కారుమూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఆ శాపం ఫలితంగానే రాజమండ్రి సెంట్రల్ జైల్లో చంద్రబాబు ఊచలు లెక్కపెడుతున్నారని ఎద్దేవా చేశారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ దేశ చరిత్రలో ఏ నేరగాడికీ జైలులో ఏసీ, అటాచ్డ్ బాత్‌రూమ్ ఇచ్చిన దాఖలాలు లేవన్నారు. చంద్రబాబు అరెస్ట్ అయితే అతడి బావ బాలకృష్ణ తీసిన సినిమా రిలీజ్ కూడా వాయిదా కూడా వేసుకోలేదన్నారు. విశాఖ పరిపాలన రాజధాని కానున్న నేపథ్యంలో తాను నాలుగు నెలల క్రితమే విశాఖకు వచ్చేశానని మంత్రి చెప్పారు.

రూ. 4.5 కోట్లతో మహాలక్ష్మీ అలంకారం



పల్నాడు జిల్లా నర్సింగపాడులో గంగా అన్నపూర్ణా సమేత మరకతలింగ చంద్రమౌళీశ్వరస్వామి వారి దేవస్థానంలో అమ్మవారిని రూ.4.5 కోట్లతో గురువారం మహాలక్ష్మీ దేవిగా అలంకరించారు. అలంకరణలో కరెన్సీ నోట్లు, 10 బంగారు బిస్కట్లను ఉపయోగించారు. అర్చకులు పమిడిమర్రు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ప్రత్యేకపూజలు చేశారు.

– నకరికల్లు

ఏపీలో రీసర్వే.. దేశానికే ఆదర్శం

అస్సాం ల్యాండ్ రికార్డ్స్ సర్వే డైరెక్టర్ శంతను పి.గోట్మారే



రీ సర్వే వివరాలు అడిగి తెలుసుకుంటున్న అస్సాం ల్యాండ్ రికార్డ్స్ సర్వే డైరెక్టర్

సాక్షి, అమరావతి: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర భూ రీసర్వే దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని అస్సాం ల్యాండ్ రికార్డ్స్ సర్వే డైరెక్టర్ శంతను పి.గోట్మారే కొనియాడారు. గురువారం ఆయన రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించారు. విజయవాడ సమీపంలోని షాబాద గ్రామంలో రీసర్వే అమలును పరిశీలించారు. కార్స్ నెట్‌వర్క్, జీఎన్ఎస్ఎస్ రోవర్‌ల పనితీరును సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఓఆర్ఐలో జియో కోఆర్డినేట్స్ కచ్చితత్వంపై ఆశ్చర్యం వ్యక్తం చేశారు. మొబైల్ మేజిస్ట్రేట్ విధానంపై ఆరా తీశారు. రాష్ట్ర సర్వే, సెటిల్‌మెంట్ అండ్ ల్యాండ్ రికార్డ్స్ కమిషనర్ సిద్ధార్థ్ జైన్ ప్రాజెక్టు సమగ్ర వివరాలు, రీసర్వే పురోగతిని అస్సాం అధికారులకు వివరించారు.

పరిశ్రమ, అకాడమీ మధ్య భాగస్వామ్యం నెలకొల్పాలి

- నైపుణ్యాభివృద్ధి శాఖ ముఖ్యకార్యదర్శి సురేష్ కుమార్

సాక్షి, అమరావతి: విద్యార్థులను భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దేందుకు పరిశ్రమ–అకాడమీ మధ్య బలమైన భాగస్వామ్యం నెలకొల్పాలని నైపుణ్యాభివృద్ధిశాఖ ముఖ్యకార్యదర్శి సురేష్‌కుమార్ అన్నారు. గురువారం గుంటూరులోని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో సాంకేతిక విద్యాశాఖ.. పరిశ్రమలు, విద్యారంగం మధ్య సంబంధాల బలోపేతమే లక్ష్యంగా ప్రత్యేక వర్క్ షాపు నిర్వహించింది. సురేష్‌కుమార్ మాట్లాడుతూ సాంకేతిక మార్పులతో పాటే అధ్యాపకులకు బోధన పద్ధతులపై శిక్షణ తప్పనిసరి చేయాలన్నారు. సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ చదలవాడ నాగరాణి మాట్లాడారు. కాగా, పరిశ్రమ–అకాడమీ సహకారాన్ని సులభతరం చేయడంలో తోడ్పాటు అందించిన వీల్స్ ఇండియా, రాయల్ ఎన్‌ఫీల్డ్, హెచ్‌ఎల్ మండో ఆనంద్, ఎఫ్లానిక్స్ సిస్టమ్స్ సంస్థలకు ఇండస్ట్రీ కనెక్ట్ ఎక్సలెన్స్ అవార్డులు ప్రదానం చేశారు. ప్లేస్‌మెంట్స్‌లో ప్రతిభ కనబరిచిన పాలిటెక్నిక్ కళాశాలలకు బెస్ట్ ప్లేస్‌మెంట్ పెర్ఫార్మర్ అవార్డులతో సత్కరించారు. వెబ్‌సైట్ డిజైన్ పోటీలో భీమునిపట్నం ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు విజేతగా నిలిచారు.

మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరించుకోండి..

- ఏపీ, తెలంగాణ విద్యుత్ బకాయిల కేసులో తెలంగాణ హైకోర్టు

సాక్షి, హైదరాబాద్: ఏపీ, తెలంగాణల మధ్య నెలకొన్న రూ.6,756.92 కోట్ల విద్యుత్ బకాయిల వివాదంలో కేంద్రం ఇచ్చిన ఉత్తర్వులను తెలంగాణ హైకోర్టు రద్దు చేసింది. 30 రోజుల్లోగా ఏపీకి రూ.6,756.92 కోట్లు (అసలు 3,441.78 కోట్లు, వడ్డీ, సర్‌చార్జీలు కలిపి మరో రూ.3,315.14 కోట్లు) చెల్లించాలంటూ 2022, ఆగస్టు 29న కేంద్రం తెలంగాణకు ఇచ్చిన నోటీసులను కొట్టేసింది. ఇరు రాష్ట్రాలు మధ్యవర్తిత్వం ద్వారా వివాదాన్ని పరిష్కరించుకోవాలంది. తెలంగాణ ప్రభుత్వం, విద్యుత్ పంపిణీ సంస్థలు.. ఏపీ ప్రభుత్వం, విద్యుదుత్పత్తి సంస్థలు మధ్యవర్తిత్వం ద్వారా ఈ అంశాన్ని పరిష్కరించుకుంటాయని ఆశిస్తున్నట్లు పేర్కొంది. చట్టప్రకారం అందుబాటులో ఉన్న పరిష్కారాన్ని ఆశ్రయించే స్వేచ్ఛను ఇరు పక్షాలకు ఇస్తున్నామంది. తెలంగాణ వాదన కూడా వినకుండా కేంద్రం నోటీసులు జారీచేయడాన్ని తప్పుబట్టింది.

వివాదం ఏంటంటే..

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఏపీ జెన్‌కో/ట్రాన్స్‌కో/డిస్కమ్‌లు 2000 నుంచి 2013 వరకు పలు విద్యుత్ కొనుగోలు ఒప్పందాలు (పీపీఏలు) చేసుకున్నాయి. ఇవి రాష్ట్ర విభజన తర్వాత 2019 వరకు కొనసాగాయి. విభజన తర్వాత కేంద్రం ఆదేశాల మేరకు 2014 నుంచి 2017 వరకు తెలంగాణకు ఏపీ విద్యుత్ పంపిణీ సంస్థలు విద్యుత్ సరఫరా చేశాయి. దీనికైన మొత్తాన్ని చెల్లించాలని ఏపీ విద్యుత్ పంపిణీ సంస్థలు కొన్నేళ్లుగా కోరుతున్నాయి. ఈ వివాదం కేంద్రం వద్దకు చేరడంతో రూ.6,756.92 కోట్ల బకాయిలను ఏపీకి చెల్లించాలని తెలంగాణకు విభజన చట్టం సెక్షన్ 92 కింద నోటీసులు జారీ చేసింది. ఈ నోటీసులను సవాల్ చేస్తూ తెలంగాణ డిస్కంలు, తెలంగాణ సర్కార్ 2022 సెప్టెంబర్‌లో తెలంగాణ హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశాయి. అలాగే ఆర్‌బీఐలోని తమ రాష్ట్ర ఖాతా నుంచి బకాయి మొత్తాన్ని మినహాయించుకొని ఆంధ్రప్రదేశ్‌కు చెల్లించే ప్రయత్నం కేంద్రం చేస్తున్నట్లు తెలిసిందని.. దీనిపై నిర్ణయం తీసుకోకుండా ఆదేశాలివ్వాలని తెలంగాణ సర్కార్ కోరింది. దీనిపై విచారణ చేపట్టిన ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ ఎన్‌వీ శ్రవణ్‌కుమార్ ధర్మాసనం రెండు వారాల క్రితం తీర్పును రిజర్వు చేసి.. గురువారం తుది ఉత్తర్వులు వెలువరించింది.

X

సాక్షి ఫ్యామిలీ

నెల్లూరు
శుక్రవారం ॥ 20-10-2023

ఫ్యాషన్

ఒకరేమో నిన్నటి తరం ఇష్టాలను తెలిసున్నవారు
మరొకరు నేటి తరపు ఆసక్తులను ఒంటపట్టించుకున్నవారు
ఈ ఇద్దరూ తూరుపు పశ్చిమానికి వారధులుగా
ఇండోవెస్టర్న్ డ్రెస్ డిజైన్స్‌తో
సినీ స్టార్స్‌ను కూడా ఆకట్టుకుంటున్నారు.
హైదరాబాద్ వాసులైన ఈ అత్తాకోడళ్ల పేర్లు
శివానీ సింఘానియా, మాన్సీ సింఘానియా.
అత్త తన డిజైన్స్‌ని కోడలికి నేర్పిస్తుంటే..
కోడలు నేటి ట్రెండ్‌ని అత్తకు పరిచయం చేస్తుంది.
ఇద్దరూ కలిసి ఒకే రంగంలో రాణిస్తూ
పాతికమందికి ఉపాధి కల్పిస్తున్నారు.

నిన్న.. నేడు.. రేపటి స్టైల్

మాన్సీ, శివాని



సెల్ఫ్ డిజైనర్‌ని..

వ్యక్తిగత శైలి, క్లిష్టమైన డిజైన్స్, హ్యాండ్ ఎంబ్రాయిడరీ తమ ప్రత్యేకతలు అని చెబుతారు ఈ అత్తాకోడళ్లు. బాలీవుడ్ స్టార్ సోహా అలీఖాన్, సోనాక్షి, మోడల్స్, ప్రముఖ గాయకులతో కలిసి తమ క్రియేషన్స్‌తో వేదికలపైన ప్రదర్శించామని వివరించారు.

డిజైన్స్ తెలుసుకుంటూ..

కోడలు మాన్సీ మాట్లాడుతూ.. 'నేను ఎంబీయే చేశాను. డ్రెస్ డిజైన్స్‌ని ఎంపిక చేసుకోవడంలో ఇష్టంతో పాటు ఈ తరం ఎలాంటి మోడల్స్‌ని ఇష్టపడుతుందో తెలుసు. అయితే, ఈ రంగంలోకి వస్తాను అనుకోలేదు. నా పెళ్లికి మా అత్తగారే డిజైనర్. అవి నాకు చాలా బాగా నచ్చాయి. పెళ్లయ్యాక మా అత్తగారు శివానీ దగ్గర డిజైన్స్‌కు సంబంధించి కొత్త కొత్త విషయాలు తెలుసుకుంటూ వాటి రూపకల్పనలో ఉంటున్నాను. మా కలెక్షన్‌లో బ్రైడల్, కాంటెంపరరీ, వెస్టర్న్, ఇండో–వెస్టర్న్– క్లాసిక్ వేర్‌లలో స్ట్రెయిట్ కట్ ప్యాటర్న్స్, మినిమలిస్ట్ ఎంబ్రాయిడరీ ప్రత్యేకంగా ఉంటాయి. వింటేజ్ స్టైల్స్‌తో పాటు మోడర్న్ డ్రెస్సుల రూపకల్పన మా ప్రత్యేకత' అని వివరిస్తుంది మాన్సీ.

''నేను చదువుకున్నది ఇంటర్మీడియెట్ వరకు. కానీ ఈ రంగంలో ఉన్న ఆసక్తి నన్ను ఎంతోమందికి పరిచయం చేసింది. ఇంట్లో ఖాళీ సమయాల్లో పెయింట్స్, పెన్సిల్ డ్రాయింగ్ చేసేదాన్ని. కొన్నాళ్లకు ఆ డ్రాయింగ్స్‌ని టైలర్‌కి చూపించి మోడల్ డ్రెస్సులు తయారు చేయమని చెప్పాను. మొదట మా ఇంట్లో అమ్మాయిలకు, బంధువులకు డిజైన్ చేసి ఇస్తూ, ఈ రంగంలోకి వచ్చేశాను. ఆ విధంగా ఫ్యాషన్ డిజైనింగ్‌ని సొంతంగా నేర్చుకున్నాను. నా డిజైన్స్ మామూలు వారి దగ్గర నుంచి టాలీవుడ్, బాలీవుడ్ స్టార్స్ కూడా మెచ్చుకోవడం ఎంతో ఆనందాన్నిస్తుంది. ప్రతి అమ్మాయి మా దుస్తుల్లో ఒక దివ్వెలా వెలిగిపోవాలని ఊహించి తొమ్మిదేళ్ల క్రితం బంజారాహిల్స్‌లో కనక్ పేరుతో డ్రెస్ డిజైన్ స్టూడియో ప్రారంభించాం' అని వివరిస్తారు శివాని.





వంటిల్లు

దేవీ నవరాత్రుల్లో సెలవులకు ఇంటికొచ్చిన పిల్లలు, బంధువులతో లోగిళ్లన్నీ కళకళలాడుతున్నాయి. ఈసారి దసరా వేడుకలను విభిన్న తీపి రుచులతో మరింత తియ్యగా చేసుకోమని చెబుతోంది ఈ వారం వంటిల్లు...

తియ్యటి వేడుక

దెహరోరి



కావలసినవి: బియ్యం – కప్పు; నీళ్లు – పావు కప్పు; పెరుగు – పావు కప్పు; నెయ్యి – అరకప్పు; పంచదార – రెండు కప్పులు; యాలకుల పొడి – రెండు టీస్పూన్లు; బాదం, జీడిపప్పు, పిస్తా పలుకులు – గార్నిష్‌కు సరిపడా.

తయారీ: బియ్యాన్ని శుభ్రంగా కడిగి ఆరు గంటల పాటు నానబెట్టుకోవాలి • నానిన బియ్యంలో నీటిని తీసేసి సూజీ రవ్వలా బరకగా గ్రైండ్ చేయాలి. గ్రైండ్ చేసేటప్పుడు నీళ్లు అసలు పోయకూడదు • రవ్వలా గ్రైండ్ చేసిన బియ్యంలో పెరుగు వేసి చేతులతో బాగా కలపాలి • చేతులు వేడెక్కిన తరువాత కలపడం ఆపేసి మూతపెట్టి రాత్రంతా ఉంచేయాలి • మరుసటిరోజు పంచదారను గిన్నెలో వేయాలి. పంచదార మునిగేన్ని నీళ్లుపోసి మంట మీద పెట్టాలి • సన్నని మంట మీద సిరప్‌ను తయారు చేయాలి • పాకం తయారైందనుకున్నప్పుడు యాలకుల పొడి వేసి కలిపి, దించేయాలి • ఇప్పుడు బాణలిలో నెయ్యివేసి చక్కగా కాగనివ్వాలి • రాత్రి కలిపి పెట్టుకున్న బియ్యం రవ్వ మిశ్రమాన్ని కుడుముల్లా చేసుకుని నెయ్యిలో డీప్‌ఫ్రై చేయాలి • కుడుము రెండువైపులా లైట్ బ్రౌన్ కలర్‌లోకి మారాక తీసేసి టిష్యూ పేపర్ మీద వేయాలి • ఐదు నిమిషాల తరువాత టిష్యూపేపర్ మీద నుంచి తీసి పంచదార పాకంలో వేయాలి • బాదం, జీడిపప్పు, పిస్తా పలుకులతో గార్నిష్ చేసి సర్వ్‌చేసుకోవాలి. రిఫ్రిజిరేటర్‌లో పెట్టకపోయినా దెహరోరిలు పదిరోజులపాటు రుచిగా ఉంటాయి.

మండిగే



కావలసినవి: బొంబాయి రవ్వ – రెండు కప్పులు; గోధుమ పిండి – కప్పు; ఉప్పు – చిటికెడు; బెల్లం తరుగు – అరకప్పు; నెయ్యి – మూడు టేబుల్ స్పూన్లు; పచ్చకర్పూరం – చిటికెడు.

తయారీ: పెద్ద గిన్నెలో బొంబాయి రవ్వ, గోధుమ పిండి, ఉప్పు, టేబుల్ స్పూను నెయ్యివేసి కలపాలి • ఇప్పుడు నీళ్లు చల్లుకుంటూ చపాతీ ముద్దలా చేసుకోవాలి. దీని పైన మూతపెట్టి ఇరవై నిమిషాలు పక్కన పెట్టాలి • బెల్లంలో మిగిలిన నెయ్యి, పచ్చకర్పూరం వేసి, కలిపి పక్కన పెట్టుకోవాలి • 20 నిమిషాల తరువాత పిండిముద్దను ఉండలుగా చుట్టి, చపాతీలా వత్తుకోవాలి • ఇప్పుడు ఒక చపాతీ తీసుకుని,పైన రెండు టీస్పూన్ల బెల్లం మిశ్రమం వేసి చపాతీ అంతా పరచాలి • బెల్లం పరిచిన చపాతీపై మరో చపాతీని వేసి చపాతీకర్రతో ఒకసారి వత్తుకోవాలి • ఇప్పుడు ఈ చపాతీని పెనం మీద వేసి రెండు వైపులా క్రిస్పీగా మారేంత వరకు కాల్చి తీసేయాలి • ఇలా కాలిన మండిగేను రెండు మూడు మడతలు వేసి సర్వ్ చేసుకోవాలి.

లవంగ్ లతిక



కావలసినవి: మైదా – ముప్పావు కప్పు; ఉప్పు – రుచికి సరిపడా; పంచదార – కప్పు; లవంగాలు – పన్నెండు; నెయ్యి – డీప్‌ఫ్రైకి సరిపడా. **స్టఫింగ్ కోసం:** కోవా తురుము – ముప్పావు కప్పు; బాదం, పిస్తా, జీడిపప్పు పలుకులు – అరకప్పు; వేడిపాలు – అరటీస్పూను; కుంకుమ పువ్వు రేకులు – పావు టీస్పూను; పంచదార పొడి – పావు టీస్పూను; యాలకుల పొడి – అరటీస్పూను.


తయారీ: మైదాలో టేబుల్ స్పూను నెయ్యి, రుచికి సరిపడా ఉప్పు వేసి కలపాలి. కొద్దికొద్దిగా నీళ్లు చల్లుకుంటూ ముద్దలా కలిపి పక్కన పెట్టుకోవాలి • పంచదారలో ఒకటిన్నర కప్పుల నీళ్లుపోసి మీడియం మంట మీద తిప్పుతూ సిరప్ తయారు చేసుకుని పక్కన పెట్టుకోవాలి • స్టఫింగ్ కోసం తీసుకున్న పదార్థాలన్నింటినీ ఒక గిన్నెలో వేసి కలిపి పెట్టుకోవాలి • నానిన పిండిముద్దను ఉండలుగా చుట్టుకోవాలి • ఈ ఉండలను పూరీల్లా వత్తుకుని మధ్యలో రెండు రెండు టీస్పూన్ల స్టఫింగ్‌ను వేయాలి • ఇప్పుడు స్టఫింగ్ బయటకు రాకుండా రెండు పక్కలా పూరీని మూయాలి • పూరీని తిరగేసి తెరచి ఉన్న మరోవైపుని కొద్దిగా తడిచేసి మూసివేయాలి. మడత ఊడిపోకుండా లవంగం గుచ్చాలి • ఇలా అన్ని లతికలను తయారు చేసుకోవాలి • ఇప్పుడు సలసల కాగుతోన్న నెయ్యిలో వేసి గోల్డెన్ బ్రౌన్ కలర్ లోకి మారేంత వరకు డీప్‌ఫ్రై చేయాలి • చక్కగా వేగిన లతికలను టిష్యూపేపర్ మీద వేసుకోవాలి • వీటిని తినాలనుకున్నప్పుడు పంచదార సిరప్‌ను వేడిచేసి దానిలో లతికలను వేసి పదిహేను నిమిషాలు ఉంచి, ఆ తరువాత సర్వ్ చేయాలి.

పంచతంత్రం

బరిలో డిగ్గీ సొంత సైన్యం!

మధ్యప్రదేశ్ బరిలో దిగ్విజయ్ కుటుంబం నుంచి నలుగురు
కొడుకు, తమ్ముడు, అల్లుళ్లకు టికెట్లు
కాంగ్రెస్ కుటుంబ పాలనకు నిదర్శనం: బీజేపీ

మధ్యప్రదేశ్ కాంగ్రెస్ రాజకీయాలపై తన పట్టును మాజీ రాజ కుటుంబీకుడు దిగ్విజయ్ సింగ్ మరోసారి నిరూపించుకున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన కుమారుడు, తమ్ముడు, అల్లుళ్లు... ఇలా ఏకంగా నలుగురికి టికెట్లు దక్కడం విశేషం! దీన్ని కాంగ్రెస్ వ్యక్తి పూజకు, కుటుంబ పాలనకు మరో నిదర్శనంగా ఎప్పట్లాగే బీజేపీ ఎద్దేవా చేస్తుండగా సమర్థులకే అవకాశాలిస్తున్నామంటూ కాంగ్రెస్ సమర్థించుకుంటోంది...



దిగ్విజయ్

మధ్యప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలకు కాంగ్రెస్ ఇటీవల విడు దల చేసిన మధ్యప్రదేశ్ కాంగ్రెస్ రాజకీయా లపై తన పట్టును మా జీ రాజ కుటుంబీకుడు దిగ్వి జయ్‌సింగ్ మరోసారి నిరూపించుకున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన కుమారుడు, తమ్ముడు, అల్లుళ్లు... ఇలా ఏకంగా నలుగురికి టికెట్లు దక్కడం విశేషం! దీన్ని కాంగ్రెస్ వ్యక్తి పూజకు, కుటుంబ పాలనకు మరో నిదర్శనంగా ఎప్పట్లాగే బీజేపీ ఎద్దేవా చేస్తుండగా సమర్థులకే అవకాశాలిస్తున్నామంటూ కాంగ్రెస్ సమర్థించుకుంటోంది...తొలి జాబితా చాలా కారణాలతో వార్తల్లో నిలిచింది. అయితే అందరినీ ఆకర్షించింది మాత్రం పార్టీ సీనియర్ నేత దిగ్విజయ్ సింగ్ కుటుంబంలో ఏకంగా నలుగురికి టికెట్లు దక్కడం! వివాదాస్పదుడైన సోదరుడు లక్ష్మణ్‌సింగ్‌తో పాటు కుమారుడు జైవర్ధన్, అల్లుడు ప్రియవ్రత్, అదే వరుసయ్యే అజయ్‌సింగ్ రాహుల్ పేర్లకు చోటు దక్కింది.

అజయ్‌సింగ్ రాహుల్



68 ఏళ్లు. దిగ్విజయ్‌కి వరసకు కోడలి భర్త. రక్త సంబంధీకుడు కాకున్నా డిగ్గీకి అత్యంత విశ్వాసపాత్రుడు. ఐదుసార్లు ఎమ్మెల్యే. వింధ్య ప్రాంతంలో గట్టి పట్టున్న నాయకుడు. ముఖ్యంగా సిద్ధి జిల్లాపై పలు దశాబ్దాలుగా రాజకీయ పెత్తనం ఆయన కుటుంబానిదే.

'మధ్యప్రదేశ్ ప్రజలకు కాంగ్రెస్ ఇవ్వగలిగింది కేవలం కుటుంబ పాలన మాత్రమేనని దిగ్విజయ్ ఉదంతం మరోసారి నిరూపించింది. ఇది కాంగ్రెస్ రక్తంలోనే ఉంది. నా కుమారుడు ఆకాశ్ తనకు టికెటివ్వొద్దని బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డాకు స్వయంగా విజ్ఞప్తి చేశారు. ఇవీ మా పార్టీ పాటించే విలువలు!'

– బీజేపీ ప్రధాన కార్యదర్శి, మధ్యప్రదేశ్‌లో పార్టీ సీనియర్ నేత.

లక్ష్మణ్‌సింగ్



